ప్రజాశక్తి
కృష్ణా
బుధవారం
జనవరి - 3
2017
పేజీలు 12

తిరువూరు ఎఎంసి పీఠం పామర్తికి ఖాయమేనా..? 12లో..

చిన్నారుల పుస్తకాలు ఎన్నెన్నో 7లో..

పెనుగొలను రైతులకు పరిహారమేదీ..?



అనుముల్లంక గ్రామసభలో మాట్లాడుతున్న జయప్రకాష్

జిల్లాలోని పలుచోట్ల జన్మభూమిలో అధికారులను ప్రజలు నిలదీశారు. నూజివీడు, చాట్రాయి, ఆగిరిపల్లిలో నిలదీతల పర్వం కొనసాగింది. సమస్యలు పరిష్కరించకుండా మళ్లీ సభలెందుకంటూ ఆగ్రహించారు. దీంతో అధికారులు బదులివ్వలేకపోయారు. బందరు పురపాలక సంఘం పరిధిలోని ఒకటో వార్డులోని హౌసింగ్‌బోర్డు పార్కులో జరిగిన జన్మభూమికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్‌తో పాటు ఆ పార్టీలోని అతిరథ మహారథులంతా పాల్గొన్నారు. ఎంతో అట్టహాసంగా జన్మభూమి కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రజలు మాత్రం జన్మభూమి సభ ముగిసిన తర్వాత పెదవి విరవడం కనిపించింది.

- జన్మభూమిపై ప్రజల్లో నిరాసక్తత
- పలుచోట్ల అధికారులను నిలదీసిన సిపిఎం నాయకులు
- మొక్కుబడిగా నిర్వహించి వెనుదిరిగిన ప్రజాప్రతినిధులు, అధికారులు

ప్రజాశక్తి-గంపలగూడెం

మండలంలోని కనుమూరులో జరిగిన గ్రామసభలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకు వీరారెడ్డి ప్రజా సమస్యలపై అధికారులను నిలదీశారు. మూడో విడత రుణమాఫీలో రైతులందరికీ రుణమాఫీ సొమ్ము జమకాలేదని, అవి ఎప్పుడు జమచేస్తారని ప్రశ్నించారు. కనుమూరులో పేదల ఇళ్లస్థలాల కోసం 10 సంవత్సరాలక్రితం కొనుగోలు చేసిన రెండు ఎకరాల స్థలంలో లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయలేదన్నారు. మీఇంటికి..మీభూమి కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు భూముల రికార్డులను సరిచేసినా పూర్తి కాలేదని, ఎకరం ఉన్న రైతుకు పట్టాదారు పాసుపుస్తకం ఇవ్వడం లేదన్నారు. గంపలగూడెం-నారికంపాడు రోడ్డును నిర్మించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేస్తే తమపై ఐదు సెక్షన్ల ప్రకారం కేసులు నమోదుచేశారని, ఆరోడ్డు పనులు మధ్యలోనే నిలుపుదల చేశారన్నారు. వెంటనే నిర్మాణ పనులను చేపట్టాలని ఆయన అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. నకిలీ మిరపనారువల్ల నష్టపోయిన పెనుగొలను రైతులకు ఎకరాకు రూ.91 వేల చొప్పున పరిహారం ఇవ్వాలని కలెక్టర్, వ్యవసాయ శాఖ కమీషనర్ ఆధ్వర్యంలో ఏర్పాటైన కమిటీ నిర్ధారించినప్పటికీ నేటివరకు ఆరైతులకు పరిహారం అందలేదని ఆయన పేర్కొన్నారు. దీనిపై డిసిఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు స్పందిస్తూ రైతులు నష్టపోయిన విషయం నిజమేనని, వారికి నష్టపరిహారం ఇప్పించేందుకు కృషిచేస్తున్నామన్నారు. ఈసందర్భంగా ఒక ఐదుగురికి కొత్తగా రేషన్‌కార్డులను, చంద్రన్న సంక్రాంతి కానుకను అందచేశారు. ఇటీవల మృతిచెందిన చెరుకు వీరారెడ్డి కుటుంబానికి 1,90,000 చంద్రన్న బీమా చెక్కును అందచేశారు. అనుముల్లంకలో జరి గిన సభలో జన్మభూమి రాష్ట్ర పరిశీలకులు, రాష్ట్ర గీత కార్మిక కార్పోరేషన్ చైర్మన్ జయప్రకాశ్ పాల్గొని ప్రసంగిస్తూ జన్మభూమి సందర్భంగా కొత్తగా ఐదు లక్షల పెన్షన్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి రెండువేల చొప్పున పంపిణీచేస్తామన్నారు. అవి ఇచ్చినప్పటికీ ఇంకా నిరు



జగ్గయ్యపేటలో నిరసన వ్యక్తం చేస్తున్న సామినేని ఉదయభాను

పేదలను, అర్హులను గుర్తించేందుకుగాను మండల రూరల్ అధికారులకు 100 పింఛన్లు మంజూరుచేసే అధికారం ఇస్తున్నట్లు తెలిపారు. పార్టీలకు అతీతంగా అన్ని సంక్షేమ పథకాలను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో భగంగా ప్రతినెలా పంచాయతీ పాలకవర్గ సభ్యులు, జన్మభూమి కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించి ఆయా గ్రామాలలో ఉద్యోగుల పనితీరును సమీక్షించాలన్నారు. నియోజకవర్గ ఇన్‌చార్జ్ నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ తన స్వగ్రామమైన అనుముల్లంక అభివృద్ధికి కృషిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో డిసిఎంఎస్ డైరెక్టర్ చెరుకూరి రాజేశ్వరరావు, నాగార్జున ఎడమ కాలువ సాగర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ వై.పుల్లయ్యచౌదరి, జడ్పీటీసి డి.వి.కృష్ణారావు, మండల టిడిపి అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి, ఎంపిపి కోటగిరి శ్రీనివాసరరావు, ఎంపిడివో కె.ప్రభాకరరావు, తహశీల్దార్ షేక్ షకీరున్నీసా బేగం, మండల స్పెషల్ అధికారి శ్రీనివాసరరావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వై.వెంకటేశ్వరరావు, బాదినేని వీరబాబు, ఎంపిటీసి గద్దల శామ్యూల్, మిరియాల రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

మచిలీపట్నం: పట్టణంలోని 1,2,3,4 వార్డుల్లో జన్మభూమి-మాఊరు గ్రామసభలు మంగళవారం జరిగాయి. ప్రభుత్వం జన్మభూమిలో తమకు ఏదో మేలు చేస్తుందని ఆశపడి వచ్చిన ప్రజలకు నిరాశే ఎదురైంది. గత జన్మభూమి మాదిరిగానే రేషన్‌కార్డులు లేని వారికి కొత్తకార్డులు మంజూరుచేశారు. రెండు నెలల క్రితం నమోదు చేసుకున్న, రెన్యూవల్ చేసిన

మిగతా 4లో

రూ.127 కోట్లతో ఐదు భారీ ఎత్తిపోతల పథకాలు

రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా

ప్రజాశక్తి - నందిగామ

సుమారు 4350 ఎకరాలకు గుడిమెట్ల-3 ఎత్తిపోతల పథకం ద్వారా సాగునీటి సమస్యకు పరిష్కారం కలుగుతుందని, రూ.127 కోట్లతో నందిగామ నియోజకవర్గంలో మరో ఐదు భారీ ఎత్తిపోతల పథకాలకు శ్రీకారం చుట్టనున్నట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు వెల్లడించారు. చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో మంగళవారం జరిగిన ప్రత్యేక కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. 2022 నాటికి దేశంలోని మూడు అగ్రగామి రాష్ట్రాల్లో ఒకటిగా ఆంధ్రప్రదేశ్‌ను నిలపటానికి సిఎం చంద్రబాబు కృషిచేస్తున్నారన్నారు. 2029 నాటికి దేశంలో అత్యుత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, 2050 నాటికి ప్రపంచంలో అత్యున్నత ప్రమాణాల రాష్ట్రం కావాలని ప్రపంచ పెట్టుబడుల గమ్యస్థానం కావాలని కోరారు. గత మూడున్నరేళ్లలో దాదాపు రూ.రెండు లక్షల కోట్లు పేదల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం వ్యయం చేయడం గొప్ప విశేషమన్నారు. దాదాపు 103 సంక్షేమ పథకాలను

మిగతా 4లో



గుడిమెట్ల జన్మభూమి సభలో ప్రసంగిస్తున్న మంత్రి ఉమా

పోలీస్ పహారా మధ్య జన్మభూమి గ్రామసభలు

కంచికచర్ల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5వ విడత జన్మభూమి గ్రామసభలు తొలిరోజు పోలీస్ పహారా మధ్య సాగాయి. మంగళవారం కంచికచర్ల మండలంలోని గొట్టుముక్కల, బత్తినపాడు గ్రామాల్లో అధికారులు, గ్రామసభలు నిర్వహించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హత కలిగిన వారికి అందడం లేదు. టిడిపి ప్రభుత్వ పాలనలో నియోజకవర్గ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ తరుణంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో ప్రజల నుండి వ్యతిరేకత రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పోలీస్ పహారా మధ్య గ్రామసభలు నిర్వహించారు. స్థానిక సిఐ ఎఎస్ఎస్ మూర్తి పర్యవేక్షణలో ఎస్ఐ డి సందీప్ పోలీస్ సిబ్బంది గ్రామసభలు జరిగే ప్రాంగణం వద్ద పహారా కాచారు. పేదలు వివిధ అవసరాల కోసం గ్రామసభల్లో అధికారులను నిలదీయవచ్చుననే సమాచారం నిఘా వర్గాలకు అందడంతో తొలిరోజు నుండే పోలీస్ పహారా మధ్య గ్రామసభ నిర్వహించారు. ఎవరైనా అధికారులను నిలదీసే ప్రయత్నం చేస్తే వారిని నిలువరించేందుకు ప్రభుత్వం పోలీస్ పహారా మధ్య గ్రామసభలు నిర్వహించినట్లు ప్రజలు అంటున్నారు.



పోలీస్‌పహారా మధ్య నిర్వహిస్తున్న గొట్టుముక్కల గ్రామసభ



సామూహిక సీమంతాలు జరిపిస్తున్న దృశ్యం

ఉపన్యాసాలతోనే సరి..

ప్రజాశక్తి - జి.కొండూరు

ఐదో విడత జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో భాగంగా మండలంలోని చెవుటూరు, వెంకటాపురంలో మంగళవారం జరిగిన గ్రామసభల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల, పార్టీ నాయకుల ఉపన్యాసాలతోనే సరిపోయింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో వివక్షత లేకుండా చూడాలని ఎంపిపి వేములకొండ తిరుపతిరావు కోరారు. ప్రజలు గ్రామసభలకొచ్చి వెళ్లకుండా సమస్యలపై అధికారులను నిలదీయాలని జెడ్పీటీసీ సభ్యులు కాజా బ్రహ్మయ్య ప్రజలకు సూచించారు. గతంలో జరిగిన గ్రామసభల్లో ప్రజలు పెట్టుకున్న అర్జీలకు నేటివరకు పరిష్కారం లభించలేదని జెడ్పీటీసీ ఆరోపించారు. అర్జీలు పెట్టుకోవడం తప్పా సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. ఏపి ఫైబర్ గ్రిడ్ సేవలను అన్ని గ్రామాల్లో అందుబాటులోకి వచ్చేలా చూడాలన్నారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శివకుమార్, ఎంపిడిఓ లక్ష్మీకుమారి, తహశీల్దార్ సుధారాణి, సర్పంచ్ సౌజన్య, ఎస్ఐ రాజేష్, ఎం.వెంకటేశ్వరరావు, వెంకటనరసింహారావు, పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేశ్వరరావు, వెంకటాపురం సర్పంచ్ వణుకూరి వరలక్ష్మీ, విఓపిఆర్‌డి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బెంచీలు బహూకరణ

ప్రజాశక్తి - మైలవరం

మండలంలోని పొందుగల ప్రాథమిక పాఠశాలకు టిడిపి నాయకులు రాజ్‌గోపాల్ రూ.20 వేలు విలువ గల బెంచీలను బహూకరించారు. మంగళవారం రాజ్‌గోపాల్ గ్రామపెద్దలతో కలిసి వీటిని తీసుకొచ్చి ప్రధానోపాధ్యాయులు బాలాజీకి అందజేశారు. ఈకార్యక్రమంలో రమాదేవి, రమణ, రామాంజనేయులు, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న సర్పంచి

మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - మైలవరం

స్వచ్ఛభారత్ కార్యక్రమంలో టాటా ట్రస్ట్, సిపిఎఫ్ సంయుక్త ఆధ్వర్యంలో సిద్ధిపేటలోని అంగన్వాడీ కేంద్రంలో మరుగుదొడ్ల నిర్మాణానికి సర్పంచ్ నందేటి కృష్ణవేణి మంగళవారం శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలో టాటా ట్రస్ట్ వారు మరుగుదొడ్లు నిర్మించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామాన్ని ఓడిఎఫ్‌గా తీర్చిదిద్దకోవాలంటే ప్రతింటిలోను, అంగన్వాడీ, పాఠశాలల్లోను మరుగుదొడ్ల అవసరమన్నారు. ఈకార్యక్రమం లో ఉపసర్పంచ్ షహనాబేగం, ట్రస్టు కోఆర్డినేటర్ పత్తిపాటి కిరణ్, వార్డు సభ్యులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు



ప్రసంగిస్తున్న బ్రదర్ అనిల్‌కుమార్

జగ్గయ్యపేట రూరల్ : మండలంలోని షేర్‌మహ్మద్‌పేట అడ్డ రోడ్డు సమీపంలోని ఆటో నగర్‌లో గల ఆమోద టెక్స్‌టైల్స్ కర్మాగారంలో సోమవారం రాత్రి 2018 నూతన సంవత్సరం వేడుకలు ఆమోద ఇండస్ట్రీస్ అధినేత యు.కొండలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన దివంగత సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అల్లుడు, ప్రపంచ క్రైస్తవ సువార్తీకులు బ్రదర్ అనిల్‌కుమార్ పాల్గొన్నారు. అనిల్‌కుమార్ ప్రసంగిస్తూ ఏసు క్రీస్తు ఏ మతానికి చెందిన వాడు కాదని, ఆయన పుట్టకలో ఏటువంటి పాపం లేదని, ప్రేమ, దయ, కరుణ, జాలి వంటివి ఒకరి పట్ల ఒకరు కల్గి ఉండాలన్నారు. ఏసు క్రీస్తు బోధనలు ప్రతి ఒక్కరూ ఆశ్రయించి అనుసరించాలని కోరారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, విజయవాడ పార్లమెంటు అధ్యక్షులు సామినేని ఉదయభాను పాల్గొని మాట్లాడుతూ ఆమోద ఇండస్ట్రీస్ ఎండి కొండలరావు సాధారణ వ్యక్తిగా ఉంటూ అంచెలంచెలుగా ఎదిగినటువంటి యువ పారిశ్రామిక వేత్త అని ఆయన ఆయన అనేక వేల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారని, ఆయన తెలుగు రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఎదిగిన పారిశ్రామిక వేత్త అని అన్నారు. చర్చిలు నిర్మించటంతో పాటు విద్యా వ్యాప్తిని సైతం ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. పిల్లలు, యువకులు, సంస్కృతి కార్యక్రమాలతో అలరించారు. ఎండి కొండలరావు, కె.సత్యనారాయణ, గుర్రం సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, పాస్టర్లు వివిధ ప్రాంతాల ప్రజలు విశేషంగా పాల్గొన్నారు.

ఎస్‌జిఎస్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

జగ్గయ్యపేట: ఎస్‌జిఎస్ కళాశాలలో గత వారం శ్రీ చైతన్య విద్యాసంస్థలు నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాల పిజి విద్యార్థినులు 8 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యశెట్టి చెప్పారు. ఫిజిక్స్ నుండి ఉష, ప్రియ, మాలతి, కెమిస్ట్రీ నుండి సంధ్య, త్రివేణి, మణి, కామర్స్ నుండి ఓజాశ్రీ, శ్రీకళాశ్రీనివాస్ ఎంపికైనట్లు పిజి డైరెక్టర్ జివిడి ప్రసాద్, ప్రిన్సిపాల్ ఈశ్వరయ్యశెట్టిలు తెలిపారు.

వృద్ధులకు దుస్తులు

నందిగామ : మండలంలోని మాగల్లు గ్రామంలో ఖాసిమ్ అండ్ ఖాసిమ్ వృద్ధుల ఆశ్రమంలో మంగళవారం వృద్ధులకు చీరలు, పంచెలు, టవల్స్ పంపిణి చేశారు. నందిగామకు చెందిన డా.చరణ్‌తేజ్ తన జీతంతో పేదలకు ఏదొక సహాయం చేయాలనే దృక్పధంతో వృద్ధులకు చీరెలు, పంచెలు, టవల్స్ పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు డా.షేక్ కరీముల్లా, పఠాన్ మీరా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతం చేయాలి

నందిగామ : ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు, ప్రజానిధులు భాగస్వాములై విజయవంతం చేయాలని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య తెలిపారు. జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో బాగంగా మంగళవారం నగరపంచాయితీ పరిధిలోని 1వ వార్డులో నిర్వహించారు. ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ గ్రామ సభల నిర్వహణ, ప్రజల నుంచి అర్జీల స్వీకరణ, అర్హులైన లబ్దిదారులకు పించన్‌లు, రేషన్ కార్డులు వంటివి చేయటంతో పాటు ఈ సారి చర్చాహోస్టులు అదనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యం, విద్య, సహజ వనరులు, నీటి లభ్యత వినియోగం, మరుగుదొడ్లు, రహదారులు, మౌళిక వసతులు, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై చర్చలు జరుగుతాయన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యం

కంచికచర్ల: ఖాతాదారుల శ్రేయస్సే ఇండియన్ బ్యాంకు లక్ష్యమని ఇండియన్ బ్యాంకు డిజిఎం జి సాంబశివరావు అన్నారు. కంచికచర్ల, గొట్టుముక్కల రోడ్డులో మంగళవారం ఇండియన్ బ్యాంకు నూతన బ్రాంచిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్రాంచి మేనేజర్ విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన ప్రారంభ సభలో డిజిఎం మాట్లాడారు. వ్యవసాయాధారిత ప్రాంతమైన కంచికచర్లలో ఇండియన్ బ్యాంకు దారులకు ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని సేవలు అందించాలనే లక్ష్యంతో కంచికచర్లలో బ్రాంచిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. లీడ్‌బ్యాంకు ప్రమాణం కలిగిన ఇండియన్ బ్యాంకు ఇతర వాణిజ్య బ్యాంకులకు భిన్నంగా ఓ పక్క ఖాతాదారులకు విశేష సేవలు అందించడంతో పాటు మరోపక్క తక్కువ వడ్డీలకు రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు కాలవ వాసుదేవరావు, నన్నపనేని నరసింహారావు పాల్గొన్నారు.



బ్రాంచి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న డిజిఎం సాంబశివరావు

అమ్రితసాయి కళాశాలకు యుజిసి 12 (బి) గుర్తింపు

కంచికచర్ల: కంచికచర్ల మండలం పరిటాల పరిధిలో గల అమ్రితసాయి ఇంజనీరింగ్ కళాశాలకు యునివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ వారు 12(బి) గుర్తింపు ఇచ్చినట్లుకళాశాల ప్రిన్సిపాల్ ఎం శశిధర్ మంగళవారం తెలిపారు. ఇటీవల యూనివర్శిటీ వారు కళాశాలను సందర్శించి కళాశాల విద్యార్థులకు అందిస్తున్న బోధనా పద్ధతులు, సౌకర్యాలను పరిశీలించారన్నారు. ఇందులో భాగంగా అత్యాధునిక ఇంజనీరింగ్ ప్రయోగశాల, డిజిటల్ లైబ్రరి, ప్రాంగణ ఎంపికలు, ఆయా ప్రొఫెసర్ల నియామకం, జాతీయ స్థాయిలో నిర్వహించిన ప్రాజెక్ట్ ఎక్స్‌పో, జాతీయ యూనివర్సిటీ స్థాయిలో నిర్వహించిన ఆటలపోటీలు, కళాశాలలో నిర్వహించిన వర్క్‌షాపులు, సెమినార్లు, ప్రాంగణ ఎంపికలకు ట్రైనింగ్ మరియు ప్లేస్‌మెంట్ సెల్ ద్వారా శిక్షణ, తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి చెందారన్నారు. అమ్రితసాయి కళాశాల విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలను మెచ్చిన యుజిసి వారు 12(బి) గుర్తింపును ఇచ్చినట్లు తెలిపారు. మంగళవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో యుజిసి నుండి వచ్చిన గుర్తింపు పత్రాలను ప్రదర్శించారు. కళాశాలకు 12(బి) గుర్తింపు రావడానికి కృషి చేసిన విద్యార్థులకు కళాశాల పాలకవర్గ అధ్యక్షులు వై వెంకటరామయ్య, కార్యదర్శి కె రామ్మోహనరావు, సిఇఓ కె సాయిమనోజ్, ప్రిన్సిపాల్ చిరంజీవి, అకడమిక్ డైరెక్టర్ చిరంజీవి తదితరులు అభినందించారు.



యుజిసి గుర్తింపును ప్రదర్శిస్తున్న అమ్రితసాయి సిబ్బంది

ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా వేణుమాధవ్, కృష్ణమూర్తి

నందిగామ : నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా కొత్త వేణుమాధవ్, అడ్డగిరి కృష్ణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షునికా కొత్తగండ్ల రమేష్ ఆధ్వర్యంలో నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవటం జరిగింది. నందిగామ మండల ఆర్యవైశ్య సంఘం కోశాధికారిగా నల్లమల్లి మురళి, మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలిగా సముద్రాల జయశ్రీ, ప్రధాన కార్యదర్శిగా గోపు రాజ్యలక్ష్మి, రాచూరి రత్నకుమారి కోశాధికారిగా ఎన్నికయ్యారు. నూతన ఆర్యవైశ్య సంఘ కార్యవర్గ సభ్యులను మంగళవారం నందిగామ మండల వాసవి అనుబంధ సంస్థల సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు వెంకటనర్సయ్య, విశ్వేశ్వరరావు, కోటేశ్వరరావులు అభినందించారు.

చదువుతో పాటు విద్యార్థులు ఆటల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి జెడ్పీ హైస్కూల్లో ఈనెల 2,3 తేదీల్లో జరిగే బాపులపాడు మండల స్థాయి బాలుర ఆటల పోటీలను మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు

ప్రజాశక్తి

అధ్వానంగా ఎరుకోపాడు రహదారి

వాహనదారులు, ప్రజలకు ఇక్కట్లు

ప్రజాశక్తి - తిరువూరు

మండలంలోని చింతలపాడు నుంచి ఎరుకోపాడు వెళ్లే పంచాయతీరాజ్ రహదారి అస్తవ్యస్తంగా ఉండటంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుమారు కిలోమీటరు మేర ఎరుకోపాడు వెళ్లే రోడ్డు అడుగడుగునా ధ్వంసమై పెద్ద గోతులతో, కంకరు రాళ్లతో ప్రజలను, వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తోంది. నిత్యం వందలాదిమంది ప్రయాణం సాగించే ఈరహదారి చెరువుకట్ట మీదుగా వేయడంతో జరగరాని ప్రమాదం సంభవిస్తే చెరువులో పడే పరిస్థితి ఉంటుందేమోనని


ధ్వంసమైన రహదారిని చూపిస్తున్న సర్పంచి

ప్రయాణీకులు భయాందోళన చెందుతున్నారు. దీనికితోడు రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు కమ్ముకు పోవడంతో ప్రమాద హెచ్చరికలను సూచిస్తున్నాయి. రాత్రివేళల్లో పరిస్థితి దారుణంగా ఉంటోంది. వివిధ పనులు ముగించుకుని ఇళ్లకు వెళ్లే కూలీలు, విద్యార్థులు చీకట్లో రోడ్డు కనిపించక గోతులలో పడి గాయాలపాలౌతున్నారు. ఆరు నెలల క్రితం రహదారి అభివృద్ధికి రూ.75 లక్షల అంచనా లతో నివేదిక పంపినప్పటికీ నిధులు మంజూరు కాలేదని సర్పంచ్ కొంగల జనార్ధనరావు ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం అధికారులైనా మరమ్మతులు చేపట్టి ప్రయాణీకు లను, ప్రజలను కాపాడాలని ఆయన కోరుతున్నారు.

మండలస్థాయి ఆటల పోటీలు

ప్రజాశక్తి-ముసునూరు

చదువుతో పాటు ఆట పాటల్లో కూడా విద్యార్థులు పాల్గొంటూనే ఉత్సాహంగా ఉంటారని సర్పంచ్ రేగుల గోపాలకృష్ణ అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో మండలంలోని 16 గ్రామాల్లోని జిల్లా, మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులతో ఆటలు ఆడించారు. ప్రధానోపాధ్యాయులు టి.సాంబశివరావు మాట్లాడుతూ మొదటి రోజు ఐదు జిల్లాపరిషత్ ఉన్నత, ఏడు మండల పరిషత్ పాఠశాల విద్యార్థులు ఖోఖో, కబడ్డీ, షటిల్ ఆటలు నిర్వహించారు.

దళితవాడకు మినరల్ వాటర్

ప్రజాశక్తి - గంపలగూడెం

గోసవీడు కొత్త దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలోని బోరులో వచ్చే నీరు బాగలేనందున విద్యార్థులకు హరిజనవాడకు చెందిన 6 బనానా యూత్ ఆధ్వర్యంలో మంగళవారం 40 లీటర్ల మినరల్ వాటర్‌ను అందచేశారు. ఇక నుంచి ప్రతిరోజూ ఉదయం 9 గంటలకు యూత్ ఆధ్వర్యంలో 40 లీటర్ల మినరల్ వాటర్‌ను అందచేయనున్నట్లు పాఠశాల ఉపాధ్యాయులు కనపర్తి శేఖర్‌కు తెలిపారు. పాఠశాలకు మినరల్ వాటర్‌ను ఇవ్వడానికి ముందుకొచ్చిన యూత్‌ను గోసవీడు వర్తకసంఘం అధ్యక్షులు నాళ్లా చిన్న సత్యంబాబు, ఎస్సీ కాలనీ పెద్దలు అభినందించారు. ఈకార్యక్రమంలో యూత్ సభ్యులు కొత్తపల్లి విజ యక్‌కుమార్, గద్దల రాంబాబు, కొత్తపల్లి వెంకటేష్, కొత్తపల్లి ప్రవీణ్, గద్దల చిన్నకోటి తదితరులు పాల్గొన్నారు.

చదువుతోపాటు ఆటల్లోనూ ప్రావీణ్యం సాధించాలి


సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

చదువుతో పాటు విద్యార్థులు ఆటల్లో రాణిస్తే మంచి గుర్తింపు లభిస్తుందని గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం వీరవల్లి జెడ్పీ హైస్కూల్లో ఈనెల 2,3 తేదీల్లో జరిగే బాపులపాడు మండల స్థాయి బాలుర ఆటల పోటీలను మంగళవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ క్రీడలో మానసికోల్లాసానికి,శారీరక ధారుడ్యానికి దోహదపడ తాయన్నారు. విద్యార్థులు మానసిక ఉల్లాంగా ఉంటే చదువులో మేటి కావచ్చు అన్నారు.పాఠశాలల్లో తప్పని సరిగా ప్రతిరోజూ విద్యతో పాటు క్రీడలు ఉండాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి తుమ్మల కోమలి,జడ్‌పిటిసి కైలే జ్ఞానమణి,గ్రామసర్పంచ్ నందమూరి కృష్ణప్రసాద్,విద్యాకమిటీ చైర్మన్ గోళ్ల విష్ణు,వ్యాయామ విద్య మండల సంచాలకులు ఆర్.అశోక్ కుమార్,పాఠశాల హెచ్‌ఎం మల్లాది వీరవెంకట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.మండలంలోని 8 జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలు,2 ఎంపియూపి పాఠశాలల నుంచి 350 మంది విద్యర్థులు ఈ పోటీల్లో పాల్గొన్నట్లు వ్యాయామ విద్య మండలసంచాలకులు ఆర్.అశోక్‌కుమార్ తెలిపారు.మంగళ,బుధవారాల్లో వాలీబాల్ ,త్రోబాల్, టెన్నీకాయిట్, ఖోఖో ,కబడ్డీ ,బాల్ బాడ్మింటన్,షటిల్ బాడ్మింటన్, సాఫ్ట్‌బాల్ ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈపోటీల్లో గెలుపొందిన బృందాలు నూజివీడు మండలం మీర్జాపురంలో జరిగే సబ్‌జోన్ పోటీలలో పాల్గొననున్నట్లు వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్,గ్రామపెద్దలు లంకా సురేంద్రమోహన్ బెనర్జీ, గుండపనేని ఉమావరప్రసాద్, పాల్గొన్నారు.

వేల్పుచర్లలో ఆత్మ గౌరవ దీక్ష

ముసునూరు: మండలంలోని వేల్పుచర్ల గ్రామంలో మంగళవారం పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ మేరుగుతేరేజమ్మ, వేంపాడు మేజరు డిసి చైర్మన్ తుమ్మల నాగేశ్వరరావు, మండల పరిషత్ ఫ్లోర్ లీడర్ కె.శ్రీరామచంద్ర ఆధ్వర్యంలో గ్రామస్తులకు మరుగుదొడ్లపై అవగాహన కల్పించేందుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులతో నృత్యాలు చేయించారు. ఈ కార్యక్రమంలో బలివే ఆలయ కమిటీ చైర్మన్ మానం ఘంటేశ్వరరావుపాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

కంచికచర్ల: కంచికచర్ల భావనా థియేటర్ సమీపంలో మంగళవారం రెండు బైక్‌లు ఎదురెదురుగా డీ కొన్న సంఘటనలో ముగ్గురికి గాయాలయ్యాయి. కంచికచర్లకు చెందిన టి నరసింహారావు, మాడుగుల దేవయ్య, ఉప్పతల సాయిలకు గాయాలు కావడంతో 108లో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.



వాహనాల తనిఖీ

ప్రజాశక్తి - తిరువూరు

మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో జాతీయ రహదారిపై ఎస్‌ఐ లోవరాజు సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీలు చేపట్టారు. ద్విచక్ర వాహనాలతో పాటు ఆటోలు, కార్లు, లారీలు, ట్రాక్టర్లు వంటి వాహనాలను నిలుపుదలచేసి రికార్డులను, లైసెన్సులను తనిఖీ చేశారు. అవి లేనివారికి జరిమానా విధించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించన వాహనదారులకు దానియొక్క ప్రాధాన్యతను వివరించారు. జరిగాయి. వీరిలో ప్రతిభ కల్గిన విద్యార్థులను గుర్తించి డివిజన్,జిల్లా,రాష్ట్ర స్థాయి గేమ్స్‌లో పాల్గొన్నటానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ పోటీల్లో ఆయా పాఠశాల వ్యామాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చంద్రన్న కానుక

మచిలీపట్నం : స్థానిక 14వ వార్డులో చంద్రన్న సంక్రాంతి కానుకను మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్ అందజేశారు. ప్రజలు తరతమ బేధం లేకుండా అందరూ సుఖసంతోషాలతో సంక్రాంతి జరుపుకోవాలనే సంకల్పంతో చంద్రన్న కానుకను అందిస్తున్నారని తెలిపారు.





మూవీ సినిమా

మచిలీపట్నం
- బృందావన్ : సప్తగిరి
- శ్రీ వెంకటేశ్వర : జ్యామంజి
- శ్రీ రామ్‌శాంతి : జవాన్
- శ్రీ రామరాజు : హలో
- సిరిక్రిష్ణ : ఒక్కక్షణం
- సిరివెంకట్ : ఎంసిఎ
- శ్రీ వినాయక్ : 2 కంట్రీస్
- రేవతి : మళ్లీ రావా
- మినీ రేవతి : జాలియట్ లవర్ ఆఫ్ ఇడియట్
- శ్రీనటరాజ్ : ప్రోజెక్ట్

గుడివాడ
- బొమ్మరిల్లు : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
- మినీ బొమ్మరిల్లు : మళ్లీ రావా
- శ్రీలక్ష్మి : జస్టిస్ లీగ్
- భాస్కర్ 70 ఎంఎం : ఎంసిఎ
- భాస్కర్ 35 ఎంఎం : ఎంసిఎ
- శ్రీరామ్ : ప్రేమిక
- శ్రీ బ్రహ్మ : బాలకృష్ణుడు
- సింధూర జీ3 : ఎంసిఎ
- బాలాజీ : ఆక్సిజన్

నూజివీడు
- ద్వారకా ఏసి : ఎంసిఎ
- తిరుమల ఏసి : హలో
- సత్యనారాయణ : ఇఈ
- మినీ సత్యనారాయణ: రాజా ది గ్రేట్

ఆగిరిపల్లి
- అను డీలక్స్ : ఎంసిఎ

విసన్నపేట
- శ్రీనివాస : హలో
- వెంకటేశ్వర : ఎంసిఎ
- శ్రీరామ్ : ------

తిరువూరు
- వెంకట్రామా : ఎంసిఎ
- శ్రీకృష్ణా : సప్తగిరి ఎల్‌ఎల్‌బి
- వెంకటేశ్వర : హలో
- న్యూప్యాలెస్ : లలిత

నందిగామ
- శ్రీ లక్ష్మిప్రసన్న : ------
- విజయటాకీస్ : ఆక్సిజన్
- మయూరి : సీత

జగ్గయ్యపేట
- కమల : లక్కి
- నటరాజ్ : టెన్
- సాయికృప : మళ్లీరా..

చల్లపల్లి
- సాగర్ : -------
- కోమలా : హలో
- కమల్ : ఎంసిఎ
- శ్రీలక్ష్మి : వానవిల్లు

రైతు బజారులో కూరగాయల ధరలు

(కిలో.. రూ..లలో) (నిన్నటి ధరలు)

టమాటో	10	బీన్స్	34
వంకాయ	17	కాప్సికం	42
బెండ	26	చింత	24
పచ్చిమిర్చి	16	గుమ్మడి	15
కాకర	18	బూడిదగుమ్మడి	15
బీర	24	ఉసిరి	36
క్యారెట్	35	గోంగూర	50
దొండ	14	చిలగడదుంప	20
బంగాళదుంప	12	పెండలం	20
ఉల్లి	38	బొప్పాయి	22
గోరుచిక్కుళ్లు	20	వేరుశనగ	60
దోస	18	కొత్తిమీర	5
పెద్దసొర	8	పుదీనా	2
చిక్కుళ్లు	30	మామిడి	20
చామదుంప	33	అరటి	5
అల్లం	36	క్యాలీఫ్లవర్	10
వెల్లుల్లి	52	క్యాబేజీ	12
కంద	24	మునగ	10
బీట్రూట్	23	ఆకుకూరలు	1.50
కీరదోస	12	నిమ్మ	12



కోడి మాంసం ధరలు

రకం	ధర
హోల్‌సేల్	రూ.95
విత్ స్కిన్	రూ.155
స్కిన్ లెస్	రూ.165



కోడి గుడ్ల ధరలు

విజయవాడ	రూ. 3.51
హైదరాబాద్	రూ. 3.45
ప.గోదావరి	రూ. 3.51
తూ.గోదావరి	రూ. 3.51
విశాఖ	రూ. 3.60
చిత్తూరు	రూ 3.63
చెన్నై	రూ. 3.70
నామకల్	రూ 3.65



బులియన్ మార్కెట్



24 క్యారెట్లు : 2,986(గ్రాము) : 29,860 (10గ్రా)

22 క్యారెట్లు : 2,798 (గ్రాము) : 27,980 (10గ్రా)

వెండి : 39.27(గ్రాము) : 39,270 (కిలో)

గన్నవరం నుంచి విమానాలు బయలుదేరు వేళలు



న్యూఢిల్లీకి	సమయం	వారం
ఎయిరిండియా	09.05	ప్రతిరోజూ
ఎయిరిండియా	17.20	ప్రతిరోజూ
ఎయిరిండియా	20.40	ప్రతిరోజూ
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజూ
ఎయిరిండియా	13.20	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	మంగళవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజూ
ట్రూజెట్	21.55	ప్రతిరోజూ
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.55	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.00	ప్రతిరోజు
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	16.10	ప్రతిరోజూ
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
స్పైస్‌జెట్	20.00	ప్రతిరోజు(వయా బెంగుళూరు)
తిరుపతికి		
ఎయిరిండియా	07.55	బుధవారం మినహా
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	10.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
వారణాసి(కాశీ)కి		
స్పైస్‌జెట్	14.40	మంగళవారం మినహా

మొదటిపేజీ తరువాయి

పెనుగొలను రైతులకు పరిహారమేదీ..?

చంద్రన్న బీమా బాండ్లను పేదలకు ఇచ్చి ప్రసంగాలు చేశారు. దీంతో పాటు చంద్రన్న కానుకను సంక్రాంతి పండుగ సందర్భంగా ఇస్తున్నారు. ఇప్పటికే పట్టణంలోని 50 శాతానికి పైగా ప్రజలు ఈ చంద్రన్న కానుకను తీసుకున్నారు. చంద్రన్న కానుకను కూడా ఈ గ్రామసభల్లో పంపిణీచేశారు. ఒదరు జిల్లా ప్రభుత్వాసుపత్రి సిబ్బంది సహకారంతో యునాని ఆయుర్వేద విభాగాలతో ఉచిత మెడికల్ క్యాంపులను ఏర్పాటుచేశారు. మెప్మా బజారును పెట్టి డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను ప్రదర్శన చేశారు. వీటితో పాటు చిన్నారులకు అన్నప్రసన్న కూడా చేశారు. వీటిలో రేషన్‌కార్డులు తప్ప తమకు ఒరిగిందేమీ లేదని ప్రజలు వ్యాఖ్యానించడం కనిపించింది. ఇదేమి చోద్యమే గానీ అన్ని వార్డుల్లో రోజూ జరిగే కార్యక్రమాలను జన్మభూమిలో ఏర్పాటుచేసి కొత్త పథకాలు ప్రవేశపెట్టినట్లుగా మాట్లాడటం విడ్డూరంగా ఉందని అంటున్నారు. ప్రజాప్రతినిధులు మాత్రం మూడు సంవత్సరాలుగా జరిపిన నాలుగు విడతల జన్మభూమిలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను 95 శాతానికి పైగా పరిష్కరించామని చెప్పుకొచ్చారు.

బందరు పురపాలక సంఘం పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఇళ్ళు, ఇళ్లస్థలాలు అని అందరికీ తెలిసిందే. 2006 తర్వాత పురపాలక సంఘం పరిధిలో ఒక్క లబ్ధిదారునికి కూడా ఇళ్ల స్థలాలు ఇచ్చిన దాఖలాలు లేవంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. 2010లో సిపిఎం ఆధ్వర్యంలో ఇళ్ల స్థలాలు కోసం కోనేరుసెంటర్‌లో ఆమరణ నిరాహార దీక్ష కూడా చేపట్టారు. అప్పటికే రెవెన్యూ అధికారులు ఎంపిక చేసిన 16 వేల మంది లబ్ధిదారుల జాబితా ప్రభుత్వం వద్ద ఉంది. ఆనాడు రెండు నెలల్లో ఇళ్లస్థలాలు ఇస్తామని అప్పటి మున్సిపల్ ప్రత్యేకాధికారి, జాయింట్ కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న నేతలకు హామీ ఇచ్చి విరమింపజేశారు. అప్పటి నుంచి ఒక్క ఇంటి స్థలం కూడా ఇవ్వలేదు. 2014లో అధికారంలోకి వస్తే పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తామంటూ అప్పటి తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దఎత్తున ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇళ్లస్థలాల సమస్యను ఏనాడూ, ఎక్కడా ప్రస్తావించిన సందర్భం లేదు. మూడేళ్ల పాలన పూర్తయిన తర్వాత ఎన్‌టిఆర్ గృహనిర్మాణం పథకం పేరుతో సొంత స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు కేటాయించారు. ఇళ్ల స్థలాలు లేని వారు ప్రభుత్వం ఎక్కడ సమావేశం ఏర్పాటు చేసిన తమకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలిందేనని గట్టిగా నిలదీస్తున్నారు. రెండు, మూడు నెలల క్రితం ప్రజలకు జీప్లస్-3 ఇళు నిర్మించి ఇస్తామని, రూ.7 లక్షలు నిర్మాణ వ్యయం అవుతుందని, అందులో లబ్ధిదారుడు రూ.50 వేలు చెల్లించాలని, మిగతా దానిలో రూ.4 లక్షలు బ్యాంకుల ద్వారా రుణం ఇప్పించి 18 సంవత్సరాల కాలంలో నెలకు రూ.1200 చొప్పున చెల్లిస్తే సరిపోతుందని ప్రచారం చేయడంతో ప్రజలు పెద్దఎత్తున దరఖాస్తులు చేసుకున్నారు.

రూ.127 కోట్లతో ఐదు భారీ ఎత్తిపోతల పథకాలు

రూపొందించి విజయవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, చందర్లపాడు జడ్‌పిటిసి వాసిరెడ్డి ప్రసాద్, కంచికచర్ల జడ్‌పిటిసి కోగంటి బాబు, ఉన్నం నరసింహారావు, మేకల సుధాకర్, పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

దళితుడిననే అవమానించారు

చందర్లపాడు ఎంపిపి కస్తాల రవిబాబు

గుడిమెట్ల జన్మభూమి కార్యక్రమంలో తనను ఆహ్వానించి మంత్రి ఉమా సమక్షంలో మాట్లాడనీయకుండా చేయటం అధికార పార్టీ అరాచక పాలనకు నిదర్శనమని చందర్లపాడు ఎంపిపి కస్తాల రవిబాబు విమర్శించారు. మంగళవారం రాత్రి ఆయన విలేకర్లతో మాట్లాడుతూ గుడిమెట్ల జన్మభూమి కార్యక్రమానికి అధికారులను తనను ఆహ్వానించి సభలో మాట్లాడనీయకుండా చేశారని, తాను మైకు పట్టుకుని మాట్లాడబోతుంటే మంత్రి ఉమా తన వద్ద ఉన్న మైకు లాక్కుని, తనను అవమానించారని విమర్శించారు. తాను దళితుడు అయినందున అధికార పార్టీ నాయకులు తనను అవమానించారని ఆందోళన వ్యక్తం చేశారు. గుడిమెట్ల జన్మభూమి సభలో ప్రోటోకాల్‌కు విరుద్ధంగా అధికార పార్టీ నాయకులను వేదిక ఎక్కించటం సభా సాంప్రదాయాలకు తిలోదకాలు ఇస్తుందన్నారు. చందర్లపాడు మండల అధికారులు అధికార పార్టీ నాయకులు అడుగులకు మడుగులు ఒత్తుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చందర్లపాడు మండలంలో మరుగుదొడ్ల నిర్మాణాల్లో అధికార పార్టీ నాయకులు అవినీతి, అక్రమాలకు, అధికారులు సలామ్ కొడుతున్నారని విమర్శించారు.

రూ.1560 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు : మంత్రి కొల్లు

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

గత మూడున్నర ఏళ్లల్లో బందరు నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా రూ.1560 కోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం బందరు మండలంలోని పెదపట్నం, కానూరు గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి గ్రామసభల్లో పాల్గొని ఆయన మాట్లాడుతూ పరిపాలన ప్రజలకు చేరువ చేయడానికి అధికారులు జవాబుదారీగా ఉండటానికి జన్మభూమి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం పెద్దఎత్తున పింఛన్లు, రేషన్‌కార్డులు పంపిణీచేస్తుందన్నారు. ఈ నెల నుంచి బియ్యంతో పాటు పంచదార కూడా ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా చంద్రన్న మాల్స్ ఏర్పాటుచేసి 500 రకాలైన సరుకులు, 10 నుండి 20 శాతం తక్కువ ధరలకు పేదలకు అందించనున్నట్లు తెలిపారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా అన్నివర్గాలకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని, బందరు నియోజకవర్గం



ప్రసంగిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర

మొత్తం 21,626 పింఛన్లు అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో రెండు వేల గృహాలు ఇప్పటివరకు మంజూరుచేశామన్నారు. ఫైబర్‌గ్రిడ్ ద్వారా రూ.149కే టెలిఫోన్, ఇంటర్నెట్, టివి కేబుల్ కనెక్షన్ అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులకు రూ.24 వేల కోట్ల పంట రుణాలు మాఫీ చేసి దేశంలోనే రాష్ట్రం ప్రథమంగా నిలిచిందన్నారు. పెదపట్నం గ్రామంలో తొలుత 24 గంటల విద్యుత్ సరఫరా కల్పించడం ద్వారా ఆక్వా రైతులకు ఎంతో ప్రయోజనం కల్పించినట్లు తెలిపారు. మంగినపూడి బీచ్ రోడ్డును నాలుగు లైన్ల రహదారిగా విస్తరణ చేపట్టామని రూ.2 కోట్లతో బీచ్‌లో అంతర్గత రహదారులు నిర్మించామని మరో రూ.2.50 కోట్లతో బీచ్‌లో పార్కులు అభివృద్ధి చేసి టూరిజం స్పాట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. పట్టణంలో రూ.13 కోట్లతో త్వరలో స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నామని, రైతులు నష్టపోకుండా న్యాయం చేసి మార్చిలో పోర్టు నిర్మాణం ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కాగిత వెంకటేశ్వరరావు, జడ్‌పిటిసి లంకె నారాయణప్రసాద్, నియోజకవర్గ జన్మభూమి పరిశీలకులు, ఐఎఎస్ అధికారి సిహెచ్.శ్రీధర్, మండల ప్రత్యేకాధికారి కె.శ్రీనివాసరావు, ఎంపిడిఓ జి.వి.సూర్యనారాయణ, తహశీల్దార్ బి.నారదముని, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ తలారి సోమశేఖర్, సర్పంచ్‌లు గడిదేశి సంధ్య, గోపు వెంకటేశ్వరమ్మ, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

'కాకతీయ'కు హానర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం



విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

నందిగామ : హానర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన నందిగామ కాకతీయ అపోలో విద్యసంస్థలకు చెందిన విద్యార్థినీలను, డాన్స్ టీచర్‌లను, సహకరించిన తల్లిదండ్రులను, విద్యసంస్థల అకడమిక్ డైరెక్టర్ కాపా కార్తికేయ అభినందనలు తెలిపారు. మంగళవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతదేశం జాతీయ సమైఖ్యత, సమగ్రతలను పరిరక్షించాలని, వాటి విలువలను కాపాడాలంటూ వివిధ జిల్లాల నుంచి విచ్చేసిన 405 మంది విద్యార్థినీలు విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో డిసెంబర్ 30న డాన్స్ ప్రోగ్రామ్ జరిగిందన్నారు. ఈ నృత్య రూపకాలలో భారతజాతి ఒక్కటే, భారతీయులందరూ ఒక్కటే అని నినదిస్తూ, నేటి సమాజిక వ్యవస్థలో హితివృత్తాలుగా, స్వచ్ఛ భారత్, నీటిని పరిరక్షించుకుందాం, మొక్కలు నాటుదాం అంటూ ప్రజలను చైతన్య పరుస్తూ వాటి విలువలను తెలియజేయటం జరిగిందన్నారు. విద్యార్థినీలు ప్రదర్శించిన నృత్యాలు ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేశాయన్నారు. నాట్యాచారులు కెయమ్ వరుణ్ నేతృత్వంలో ఈ కార్యక్రమాలు ఘనంగా జరిగాయన్నారు. ఈ నృత్య కార్యక్రమంలో కాకతీయ - అపోలో విద్యసంస్థలకు చెందిన యర్రంరెడ్డి శ్రీహరిత, దుద్దుకూరి రుపశ్రీ, ఆకుల ప్రజ్ఞలు పాల్గొనటం జరిగిందన్నారు. వీరందరూ నటరాజ నాట్యకళామండలి డాన్స్ టీచర్ తోట వెంకటనిర్మల వద్ద శిక్షణ పొందటం జరిగిందని తెలిపారు. హరన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించిన ముగ్గురు విద్యార్థులను యాజమాన్యంతో పాటు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందించారు.

కళాశాల ప్రతిష్టను పెంచేది విద్యార్థులే

ప్రజాశక్తి - గన్నవరం

ఉత్తమ ఫలితాల ద్వారా విఆర్‌కె కీర్తి ప్రతిష్ఠలను జిల్లా స్థాయిలో మరింత ఇనుమడింపజేయాలని ప్రముఖ తెలుగు కవి, రచయిత డాక్టర్ కాకుమాని శ్రీనివాసరావు ఆకాంక్షించారు. మంగళవారం స్థానిక వేములపల్లి కోదండరామయ్య కళాశాలలో బికాం తృతీయ సంవత్సరం ఐదో సెమిస్టర్‌లో నూరు శాతం ఫలితాలు సాధించిన విద్యార్థులు, అందుకు కృషి చేసిన అధ్యాపకుల అభినందన సభ నిర్వహించారు. దీనికి వాణిజ్యశాఖాధిపతి జ్యోతి భాస్కర్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా శ్రీనివాసరావు మాట్లాడుతూ 49 ఏళ్ల క్రితం గ్రామీణ ప్రాంతంలో స్థాపించబడిన ఈ విద్యాసంస్థలో చదువుకున్న ఎంతో మంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని తెలిపారు. అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకుని కష్టపడి చదవాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా అధ్యాపకులు పని చేయడం విశేషమని చెప్పారు. ప్రముఖ విద్యావేత్త డాక్టర్ కొడాలి రాజేశ్వరి మాట్లాడుతూ సజ్జెక్టుల వారిగా ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి అధ్యాపకులే నగదు బహుమతులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను తమ సొంత బిడ్డల్లా భావించి చదువు చెప్పే అధ్యాపకులు ఉండటం మీ అదృష్టమన్నారు. కళాశాల ప్రతిష్ట పెంచేది విద్యార్థులేనని పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డి.శ్రీనివాసరావు, అధ్యాపకులు అడవి రాణి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్లు నిర్మించేందుకు చర్యలు : ఎమ్మెల్యే

జగ్గయ్యపేట:5వ విడత జన్మభూమి సందర్భంగా 1వ వార్డు జన్మభూమిలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ మాట్లాడుతూ ఏడాదికొకసారి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని త్వరితగతిన పరిష్కరించడానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు ప్రజల వద్దకు విచ్చేసి సమస్యలు స్వీకరించి పరిష్కరించేందుకు జన్మభూమి దోహద పడుతుందని ఎమ్మెల్యే చెప్పారు. మంగళవారం 1వ వార్డు కాకాని నగర్ వద్ద జరిగిన జన్మభూమిలో ఆయన మాట్లాడుతూ ఈనామ్ భూములు నిషేధిత జాబితాలో నుండి తొలగించాలని రెవెన్యూ మంత్రిని కలిసి వివరించామని, శాసనసభలో కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని, ప్రభుత్వం ఈ సమస్యను త్వరలోనే తొలగించేందుకు కృషి చేస్తుందని చెప్పారు. జగ్గయ్యపేట ప్రజల కోరిక మేరకు కృష్ణానది మంచినీటి తాగునీటి పథకం పనులు కూడా జరుగుతున్నాయని, పట్టణంలోని పేదలకు ఇళ్ళు కట్టించడానికి కృషి చేస్తున్నామని, వైకాపా నాయకులు



:చంద్రన్న కానుక అందచేస్తున్న ఎమ్మెల్యే

పేదలకు పథకాలు అందకుండా అడ్డుకుంటున్నారని ఎవరు ఎంత అడ్డం పడ్డా నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు అందేలా తాము పని చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో కమిషనర్ డి రమేష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ యలమంచిలి రాఘవ, ఎఎంసి వైస్‌చైర్మన్ గపూర్, కౌన్సిలర్లు అనిల్, శౌరి, పార్టీ నాయకులు మైనేని రాధ, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

బిసిల అభ్యున్నతికి కృషి : టిడిపి

ప్రజాశక్తి - గన్నవరం

బలహీన వర్గాల అభ్యున్నతికి టిడిపి కృషి చేస్తుందని టిడిపి మండల అధ్యక్షులు పడమట సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన బిసి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన నాటి నుంచి బిసిల అండతోనే అధికారంలోకి రావడం జరిగిందన్నారు. అదే రీతిలో పార్టీ కూడా వారి అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలు పెట్టిందన్నారు. పార్టీ పదవులు, ప్రజాప్రతినిధుల్లోనూ సముచిత స్థానం క ల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు చిమట శ్రీనివాసరావు, గుర్రం బుజ్జి, కనపర్తి వాసు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిభాయి పూలేకు నివాళి



నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

ప్రజాశక్తి - గంపలగూడెం

ప్రభుత్వ జూనియర్ కళాశాల, పూలే, అంబేద్కర్ స్టడీసర్కిల్ ఆధ్వర్యంలో సావిత్రిభాయి పూలే జయంతిని కస్తూరిబా పాఠశాల్లో మంగళవారం నిర్వహించారు. పాఠశాల ఎస్‌ఓ శ్యామలను ఘనంగా సత్కరించారు. అనంతరం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిభాయి పూలే చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. అంబేద్కర్ పూలే స్టడీసర్కిల్ నాయకులు కామాల శేషగిరిరావు, బిసి సంక్షేమ సంఘం జి ల్లా కార్యదర్శి ఇ.నరసింహారావు, పి.బాబు, జె.రాంబాబు, మోహన్‌రావు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్, కస్తూరిబా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో తనిఖీ

ఆగిరిపల్లి: స్థానిక ఎంవిఎన్ అండ్ వైవిఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాలను ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి అయిన ఎస్‌ఎన్‌ఎన్.రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కళాశాలలో జరుగు తున్న బోధన పట్ల విద్యార్థుల యొక్క ప్రగతి పట్ల హర్షం వ్యక్తం చేశారు. జనవరి 2 నుండి 11వరకు జరిగే జన్మ భూమి కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత మరుగుదొడ్ల వాడకం, సీజనల్ వ్యాధుల పట్ల గ్రామస్తులను చైతన్య వంతులను చేయాలన్నారు. అనంతరం కళాశాలలో మొక్కలను నాటే కార్యక్రమం చేపట్టారు. కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

అధికారులే వెళ్లి సమస్యను పరిష్కరించాలి : వంశీ

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

ప్రజల సమయం,డబ్బు వృథా కాకుండా అధికారులే వారి వద్దకు వెళ్లి తక్షణ పరిష్కారం చేసే విధంగా ప్రజల వద్దకే పాలనకు సిఎం జన్మభూమి-మాఊరు కార్యక్రమం చేపట్టినట్లు గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్ అన్నారు. బాపులపాడు మండలం మల్లవల్లిలో మంగళవారం జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. బాపులపాడు పిహెచ్‌సి ఆద్వర్యంలో ఉచిత వైద్యశిభిరం,పౌష్టికాహారం గురించి తెలియజేస్తూ ఐసిడిఎస్ ఆద్వర్యంలో చిరుధాన్యాల ప్రదర్శన ఏర్పాటుచేశారు. ఎంపిపి తుమ్మల కోమలి, మండల ప్రత్యేక అధికారి పి.సత్యనారాయణ, ఎంపిడిఒ ఆర్.కేశవరెడ్డి, సర్పంచ్ చాకిరి కొండలరావు, ఎంపిటిసి వేముల శ్రీనివాసరావు, జలవనరులశాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ల గోపాలకృష్ణ, టిడిపి మండల అధ్యక్షులు వీరమాచినేని సత్యప్రసాద్,గ్రామపార్టీ అధ్యక్షులు వై.వెంకయ్యరావు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం రేమల్లెలో జన్మభూమి గ్రామసభ జరిగింది.గ్రామసభల్లో చంద్రన్న సంక్రాంతి కానులకు అందజేశారు.బాపులపాడు మండలం మడిచర్ల,కొత్తపల్లిలో తహశీల్దారు కె.గోపాలకృష్ణ ఆద్వర్యంలో జన్మభూమి గ్రామసభలు జరిగాయి.ఈ సభల్లో గ్రామస్తులు పలు సమస్యలు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వంశీ

డ్రైయినేజి వ్యవస్థ,వాటర్ ట్యాంకు బాగుచేయాలి :

గ్రామంలో శిథిలావస్థలో ఉన్న వాటర్ ట్యాంకును బాగుచేసి ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలని,డ్రైయినేజి వ్యవస్థ అభివృద్ధి చేసి మురుగునీటిని ఊరికి దూరంగా పంపాలని,రోడ్లు అభివృద్ధి చేయాలని తదితర సమస్యలు ఎమ్మెల్యే వంశీ దృష్టికి మల్లవల్లి గ్రామస్తులు తీసుకోచ్చారు. విద్యుత్ లైన్‌మెన్ లేక కరెంటుతో తాము నానా అవస్థలు పడుతున్నామని ఎమ్మెల్యేకు వివరించారు. దీనికి స్పందించి ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ శిథిలమైన వాటర్ ట్యాంకు డ్రైయినేజి పైపులైను మరమత్తులకు నా సొంత నిధులు రూ.25వేలు ఇస్తానని, వాటితో అది బాగుచేయాలని అధికారులకు సూచించారు.డ్రైయినేజి వ్యవస్థపై గ్రామసర్పంచ్‌ను ఎమ్మెల్యే వివరణ కోరగా రోడ్లు నిర్మాణ సమయంలో కొంత భూమి ఇస్తే డ్రైయినేజి వ్యవస్థ అభివృద్ధి చేయ్యొచ్చని ప్రజల సహకారం కొరవడిందన్నారు.ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ గ్రామాల భివృద్ధికి ప్రజల సహకారం ఉండాలన్నారు.లైన్‌మెన్‌ను ఈనెలాఖరులోగా నియమించనున్నట్లు ఆశాఖ డిఈ తెలిపినట్లు పేర్కొన్నారు.

సోలార్ మోటార్‌కు డబ్బుకట్టి 5నెలలు

సోలార్ మోటార్‌కు డబ్బులు కట్టి 5నెలలు గడుస్తున్నా ఇంతవరకు మోటారు బిగించలేదని మల్లవల్లి గ్రామస్తుడు సాకె సాంబశివరావు జన్మభూమి గ్రామసభలో ఆవేదన వ్యక్తం చేశారు.రూ.57,500లు చెల్లించి నెలలు గడుస్తుందని,సోలార్ మోటారు విషయమై అధికారుల స్పందన సరిగాలేదని ఎమ్మెల్యే వంశీకి తెలిపారు.దీనికి స్పందించిన ఎమ్మెల్యే వంశీ మాట్లాడుతూ అధికారులతో మాట్లాడి సోలార్ మోటారు వీలైనంత తొందరగా బిగించేవిధంగా చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

నేడు సావిత్రీభాయి పూలే సంస్మరణ సభ

ప్రజాశక్తి - గన్నవరం

గన్నవరం వికెఆర్ కళాశాల ఆవరణలో బుధవారం అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఆద్వర్యంలో సావిత్రీబాయ్ పూలే జయంతి సభ నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు మల్లంపల్లి జయమ్మ మంగళవారం తెలిపారు. అభ్యుదయ విలువల కోసం ఆమె ఎంతో శ్రమించారని చెప్పారు. కుల దురంహకారాన్ని, అణచివేతను వ్యతిరేస్తూ ఆ వ్యవస్థను ప్రతిఘటించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల ప్రజలను, స్త్రీలను అక్కున చేర్చుకున్నారని తెలిపారు. బాల్యవివాహాలకు వ్యతిరేకంగా, వితంతు పునర్వివాహాలు జరిపించేందుకు 150 ఏళ్ల క్రిందటే పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని వివరించారు. అభాగ్య వితంతు స్త్రీలకు ధైర్యం చెప్పి వారికి, వారి బిడ్డలకు ఆత్మవిశ్వాసం కల్పించిన ధీశాలి సావిత్రీబాయ్ పూలే అన్నారు. ఆమె జయంతిని పురస్కరించుకుని సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈసభలో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాట్రగడ్డ స్వరూపారాణి, జిల్లా కార్యదర్శి పి న్నమనేని విజయ, సామాజిక విశ్లేషకులు డాక్టర్ కొడాలి రాజేశ్వరి, సీనియర్ న్యాయవాది అనుమోలు వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ డి.శ్రీనివాసరావు పాల్గొంటారని వివరించారు.

అమరవీరుల పోరాట స్ఫూర్తిని కొనసాగిస్తాం

సిపిఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు

ప్రజాశక్తి - గన్నవరం

పేదల బాగు కోసం తమ ప్రాణాలు తృణ ప్రాయంగా అర్పించిన అమరవీరులు జాస్తి బసవరావు స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు ఉధృతం చేస్తామని సిపియంజిల్లా కార్యదర్శి(తూర్పుకృష్ణా) ఆర్.రఘు అన్నారు.మంగళవారం గన్నవరం మండలం కేసరపల్లిలో అమరవీరులు జాస్తిబసవరావు వర్ధంతి సభ నిర్వహించారు. దీనికి గ్రామ పార్టీ సీనియర్ నాయకులు సుదాబత్తుల బుజ్జి అధ్యక్షత వహించారు. రఘు మాట్లా డుతూ పోరాటాల చరిత్ర కమ్యునిస్టుల సొంతమని గుర్తు చేశారు. అరవై ఏళ్ల క్రితం గన్నవరం తాలుకాలో భూ పోరాటాలు పెద్ద ఎత్తున సాగాయని, అప్పట్లో పోలీసుల తుపాకీ గుళ్లకు జాస్తి బసవరావు బలైపోయారని చెప్పారు. అప్పటికీ , ఇప్పటికీ రాజకీయ పరిస్థితులు మారినా అమరవీరుల స్ఫూర్తిని కొనసాగిస్తూ పేదల పక్షాన పోరాటాలు చేస్తున్నామన్నారు. కేసరపల్లిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే బసవరావుకు ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సిపియం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నరసింహారావు మాట్లాడుతూ విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు , భూములు కోల్పోయే వారి పక్షాన పోరాటాలు చేశామన్నారు. ఏలూరు కాలువ మళ్లింపు వద్దని నెలల తరబడి సాగిన పో రాటంలో కీలక పాత్ర పోషించామన్నారు. పోరాటం చేయడం వల్లే కాలువ మళ్లింపు ఆగిపోయిందని, విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు పోయే వారికి ప్రత్యామ్నాయ ఇళ్లు కట్టించి ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు. రైతులకు న్యాయమైన పరిహారం వచ్చిందన్నారు. ప్రభుత్వం నుంచి ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఎర్ర జెండాలు పట్టుకుని బసవ రావుని గుండెల్లో పెట్టుకుని పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. పెట్టుబడిదారుల ప్రయోజనం కోసం రేషన్ డిపోల వ్యవస్థను నిర్వీర్యం చేయాలని చూస్తోందని మండిపడ్డారు. ఏఎంసి ఛైర్మన్ పొట్లూరి బసవరావు మాట్లాడుతూ ఒకపుడు కేసరపల్లి కమ్యునిస్టులకు కంచుకోటగా ఉండేదన్నారు. ఇక్కడ నుంచే భూపోరాటాలు, కిలో రూపాయికి బియ్యం విక్రయ పోరాటాలు సాగినట్లు గుర్తు చేశారు. దాంట్లో తన మేనమామ జాస్తి బసవరావు కీలక పాత్ర పోషించారన్నారు. 69ఏళ్లుఅయినా బసవరావుని మర్చిపోకుండా వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తున్న బుజ్జిని అభినందించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బసవరావు స్తూపంపై రఘు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు అనుమోలు వెంకటేశ్వరరావు, పిల్లి మహేష్, డిఎస్.ప్రసాద్, మల్లంపల్లి జయమ్మ, సుదాబత్తులు కమల, ఇతర పెద్దలు పాల్గొన్నారు. అనంతరం అల్పాహారం పంపిణీ చేశారు.



గన్నవరం మండలం కేసరపల్లిలో జాస్తి బసవారావు వర్ధంతి సభలో మాట్లాడుతున్న సిపిఎం తూర్పుకృష్ణా కార్యదర్శి ఆర్.రఘు, వేదికపై పొట్లూరి బసవారావు

వెల్దిపాడు విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-ఉంగుటూరు

క్రీడల్లో ఉంగుటూరు మండలం వెల్దిపాడు జెడ్పీ హైస్కూలు విద్యార్థులు తమ ప్రతిభ చాటి డివిజన్‌లో మొదటి బహుమతి గెలుపొందినట్లు పాఠశాల హెచ్‌ఎం ఎస్ రామాంజనేయులు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. డిసెంబరు 27,28 తేదీల్లో మైలవరంలోని ఎస్‌ఎస్‌కె హైస్కూలులో నూజివీడు డివిజన్ బాలికల విభాగంలో జరిగిన 81వ గ్రిగ్ పోటీలు సీనియర్ విభాగంలో డివిజన్‌స్థాయిలో వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందినట్లు పేర్కొన్నారు. వ్యాయామోపాధ్యాయురాలు డి.రాజేశ్వరీలను మంగళవారం ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందించారు.ఈకార్య పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టి.మదుసూధనరావు తదితరులు పాల్గొన్నారు.



వాలీబాల్ బృందంతో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాద్యాయులు

సమగ్ర సమాచారంతో గ్రామసభలకు రండి : అనురాధ



మహిళలకు శ్రీమంతాలు చేస్తున్న అనురాధ

ప్రజాశక్తి-ఉంగుటూరు

జన్మభూమి-మాఊరు గ్రామసభలకు అధికారులు సమగ్ర సమాచారంతో రావాలని జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ అన్నారు. మండలంలోని ఇందుపల్లి, నాగవరప్పాడు,ఆముదాలపల్లి, వేమండలలో మంగళవారం గ్రామసభలు జరిగాయి. ఇందుపల్లి గ్రామసభలో ప్రజలడిగిన ప్రశ్నలకు అధికారులు సరిగా సమాధానం ఇవ్వకపోవడంతో ఆమె పైవిధంగా స్పందించారు. ప్రజలడిగిన ప్రశ్నలకు వెంటనే జవాబివ్వడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ద్ధంగా ఉండాలని అధికారులపై విస్మయం వ్యక్తం చేశారు. స్వచ్ఛత అవార్డు అందుకున్న గ్రామంలో ఇంకా కొంతమందికి ఎందుకు మరుగుదొడ్లు లేవని అధికారులను ప్రశ్నించారు. జడ్‌పిహైస్కూల్లో పాత కలపను ఎవరికీ తెలియకుండా అమ్ముకోవడాన్ని గ్రామస్తులు జడ్‌పిఛైర్‌పర్సన్ దృష్టికి తెచ్చారు. మూడేళు ్లగా ఒకరి పింఛను మరోఖాతా నంబర్లో జమ అవుతున్నా అధికారులు దాన్ని సరిచేయలేదని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం 15 మంది గర్భిణీలకు జడ్‌పిఛైర్‌పర్సన్ అనురాధ చేతులు మీదుగా సామూహిక శ్రీమంతం చేసి చీరలు,తాంబూలాలు అందించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి గుదె ఇందిర,ఎంపిడివో పిఎస్ఆర్ ప్రసాద్,గ్రామసర్పంచ్ పి.కోటేశ్వరమ్మ,ఎంపిటిసి పి.రాంబాబు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.నాగవరప్పాడులో జరిగిన గ్రామసభలో జడ్‌పిఛైర్‌పర్సన్ పాల్గొని ప్రజాసమస్యలు తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంపిపి గుదె ఇందిర,సర్పంచ్ కె.లక్ష్మీ,ఎంపిటిసి టివిలక్ష్మణస్వామి,ఎంపిడివో పలుశాఖా అధికారులు పాల్గొన్నారు.ఇళ్లస్థలాలు ఇవ్వాలని,ఉపాధి హామీ పథకం పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని,రుణమాఫీ డబ్బులు విడుదల చేయాలని,రెండో పంటకు ఏలూరు కాలువ నుంచి నీరు వదలాలని,త్రాగునీరు విడుదల చేయాలని గ్రామస్తులు సమస్యలు జడ్‌పిఛైర్‌పర్సన్ అనురాధను దృష్టికి తీసుకొచ్చారు.ఆముదాలపల్లిలో మాజీ ఎమ్మెల్యే దాసరి వెంకటబాలవర్ధనరావు జన్మభూమి గ్రామసభలో పాల్గొన్నారు.చంద్రన్న సంక్రాంతి కానుకలు లబ్ధిదారులకు అందజేశారు.రైతులు తమ పొలాల్లో చెత్తను తగలబెట్టవద్దని సందేశం ఇస్తూ వ్యవసాయశాఖ రూపొందించిన గోడ పత్రికలను దాసరి చేతులు మీదుగా ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో తహశీల్దారు ఎం.శ్రీనివాసు,ఈవోపిఆర్‌డి ముత్తవరపు నరసింహారావు,సర్పంచ్ సిహెచ్ విజయలక్ష్మీ,ఎంపిటిసి దాసరి రామ్మోహనరావు,పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.అనంతరం వేమండలో గ్రామసభ జరిగింది. ఈకార్యక్రమంలో సర్పంచ్ ఎస్.సాంబశివరావు,ఎంపిటిసి కె.రజని తదితరులు పాల్గొన్నారు.వివిధ సమస్యలపై ఇందుపల్లిలో 86,నాగవరప్పాడులో 60,ఆముదాలపల్లిలో 13,వేమండలో 42 ధరఖాస్తులు ప్రజల నుంచి అందినట్లు అధికారులు తెలిపారు.

37వ రోజుకు డెల్టాకార్మికుల దీక్షలు

ప్రజాశక్తి-ఉంగుటూరు(హనుమాన్‌జంక్షన్)

డెల్టా యాజమాన్య మొండి వైఖరిని నిరసిస్తూ కార్మికులు చేపట్టిన నిరసన దీక్షలు 37వ రోజులకు చేరాయి. మంగళవారం సిపిఎం బాపులపాడు మండల నాయకులు అబ్దుల్ భారీ, సిపిఐ గన్నవరం నియోజకవర్గ నాయకులు కొండా వీరాస్వామి ఈ దీక్షా శిభిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను యాజమాన్యం వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని ఈ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ దీక్షలో ఫ్యాక్టరీ కార్మికులు పి.సత్యనారాయణ, జి.శ్రీనివాసరావు, వై.నాగరాజు, బి.నాగేశ్వరావు,కె.డేవిడ్‌రాజు,కె.సత్యనారాయణ, ఎస్.విల్సన్‌రాజు, సిహెచ్.కోటేశ్వరావు, సిహెచ్.భాగ్యరాజు,కె.సంపత్‌కుమార్, బాబు తదితరులు పాల్గొన్నారు.



సంఘీభావంగా దీక్షల్లో కూర్చున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి
www.prajasakti.com
కృష్ణా
బుధవారం 3
జనవరి 2018

తీరుమార్చుకోరే..!

- డబ్బులు వెనకేసుకోవడానికి ఆసక్తి
- సర్వశిక్షా అభియాన్‌పై పలు ఆరోపణలు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

ఏటేటా వ్యవసాయ కూలీలు, మత్స్య కార్మికులు, చేతివృత్తిదారుల వలసలు పెరుగుతున్నాయి. పిల్లలను వెంట తీసుకెళ్లలేక, ఇళ్ల వద్ద సాకే మనుష్యులు లేక వీరంతా నానా అగచాట్లు పడుతున్నారు. పాఠశాలల్లో డ్రాపౌట్లను తగ్గించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం కాలానుగుణ వసతి గృహాలకు (సీజనల్ వసతి గృహాలు) మంజూరిచ్చింది. 2016-17 ఆర్థిక సంవత్సరంలో కృష్ణాజిల్లాకు చెందిన 2,000 మంది పిల్లలను స్వచ్ఛంధ సంస్థల ద్వారా (ఎన్‌జిఓ) సాకేందుకు సర్వశిక్షా అభయాన్‌ను అనుమతులిచ్చింది. తల్లిదండ్రులు తమ బిడ్డలను సీజనల్ వసతి గృహాల్లో చేర్చేందుకు ముందుకొచ్చారు. కనీస మౌళిక సదుపాయాలు కల్పించకపోవటం, పిల్లల సంఖ్యను రెట్టింపు చేసి చూపెట్టడం, ప్రాజెక్టు అధికారి కార్యాలయ సిబ్బంది సహరించారన్న ఆరోపణలు వెల్లివెత్తటంతో కలెక్టర్ బాబు.ఎ 2017-18 అనుమతులను నిలిపివేశారు.

లక్ష్మీకాంతం కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సర్వశిక్షా అభయాన్ అధికారులు సీజనల్ వసతి గృహాల ప్రస్తావన ముందుకు తెచ్చారు. సుమారు రూ.4.0 కోట్ల నిధులు మురిగిపోతాయంటూ నమ్మబలికారు. దీనిపై స్పందించిన కలెక్టర్ అసలు వసతి గృహాల అవసరం ఉందా లేదాన్న దానిమీద డివిజనల్ రెవెన్యూ అధికారులతో దర్యాప్తు జరిపించారు. ప్రజలు వలసలు పోవటం వాస్తవమేనని నివేదిక ఇవ్వటంతో వీటి ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అక్టోబర్ నుండి మార్చి మధ్యకాలంలో వలసదారులు ఇళ్లకు దూరంగా ఉంటారని జనవరి వచ్చిన తర్వాత సీజనల్ వసతి గృహాలను ఏర్పాటు చేసినా పెద్దగా ఫలితం ఉండదని బాధిత కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. నిధులను మసిబూసి మారేడు కాయ చేయటానికే సర్వశిక్షా అభయాన్ అధికారులు వీటిని తలెకెత్తుకున్నారని ఆరోపణలు సంధిస్తున్నారు.

గత నెల 30వ తేదీన జిల్లాలోని 2050 మంది విద్యార్థులకు వసతి కల్పించే విధంగా 41 వసతి గృహాలకు అనుమతులిచ్చారు. బ్యాక్‌వార్డ్ ఇంటిగ్రేషన్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీకి 4, కంపాసినేట్ రూరల్ అసోసియేషన్ ఫర్ సోషల్ యాక్షన్ 4, సంతోష్ ఎడ్యుకేషనల్ సొసైటీకి 4, ఆషా కిరణ్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీకి 3, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటికీ 1, ఆంధ్రా మహిళా మండలిః 2, ప్రియదర్శని మహిళా సొసైటీ ఫర్ రూరల్ డెవెలప్‌మెంట్ 3, కర్లపాటి చారిటబుల్ ట్రస్ట్ 2, శ్రీ సాయి సిద్దార్థ సోషల్ సర్వీస్ ఆర్గనైజేషన్ 4, జీసస్ క్రిస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ 2, రత్నజ్యోతి వాలంటీర్ ఆర్గనైజేషన్ 2, జియాన్ డివోషనల్ ఛారిటీ వెల్ఫేర్ సొసైటీ 1, స్టార్ యూత్ అసోసియేషన్ 2, ఏంజెల్ రూరల్ డెవెలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ 2, అభ్యుదయ ఫౌండేషన్ 2, శారద సొసైటీ ఫర్ హ్యూమానిజింగ్ యాక్షన్ ఇన్ రూరల్ అండ్ దీసరింగ్ అర్బన్ ఏరియస్ 2, జాహ్నవి రూరల్ డెవెలప్‌మెంట్ సొసైటీ 1, రూరల్ ఉమెన్ వెల్ఫేర్ సొసైటీ 1, చొప్పున కేటాయింపులు జరిపారు. అయితే ఎన్జీల కేటాయింపుల్లో పెద్దెత్తున కరెన్సీ కట్టలు చేతులు మారాయని, ఇదే కాకుండా నెలనెలా మామూళ్లు, ఇతర బంపర్ బోనస్‌లకు తెరవెనుక ఒప్పందాలు జరిగిపోయాయన్న గుసగుసలు సంబంధిత వర్గాల్లో గుప్పుమంటున్నాయి.

సర్వశిక్షా అభియాన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పట్టణ అణగారిన వర్గాల బాలురు కోసం బాపులపాడు మండలంలోని వేలేరు గ్రామంలో పాఠశాల, వసతి గృహన్ని నిర్వహిస్తున్నారు. ఏటేటా మే, జూన్ మాసాల్లోనూ ఇక్కడ విద్యార్థులకు బోధన కొనసాగుతోంది. గతేడాది 98 మంది విద్యార్థులకు భోజనం, వసతి, విద్య కొనసాగుతున్నట్లు మే 13, 2017న జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రవేశపెట్టిన అజెండాలో పేర్కొనటం జరిగింది. వాస్తవంగా 60 మంది విద్యార్థులు ఉంటే 98 మంది ఉన్నట్లుగా రికార్డుల్లో పేర్కొనటం వివాదాస్పదమైంది. వేసవిలో బోధన నిర్వహించకుండానే నిర్వహించినట్లు రికార్డుల్లో చూపించటం వివాదాస్పదమైంది.

విజయవాడ 4, పెనమలూరు 2, గుడివాడ 1, మచిలీపట్నం 1, పెడన 1 లోని తొమ్మిది సెంటర్లలో మదరసా విద్యను అందిస్తున్నట్లు దీనికి మరో నాలుగు సపోర్టింగ్ సెంటర్‌లను ఇచ్చినట్లు రికార్డుల్లో చూపుతున్నారు. వాస్తవానికి ఇక్కడ చదువుకుంటున్న విద్యార్థుల సంఖ్య సగం కూడా ఉండటం లేదనేది స్థానికుల ఆవేదన. రికార్డుల్లో మాత్రం 37 మంది వలంటీర్లు పనిచేస్తున్నారని, ఏకరూప దుస్తులు, ఉచిత పాఠ్య పుస్తకాలు, పసతి, ఉచిత భోజన సౌకర్యాలు కల్పిస్తున్నట్లు నమోదు చేస్తున్నారని ఉన్నతాధికారులతో విచారణ జరిపిస్తే వాస్తవాలు వెలుగుచూస్తాయన్నది వీరి ఆరోపణ.



మచిలీపట్నంలోని సర్వశిక్షా అభయాన్ ప్రాజెక్టు అధికారి కార్యాలయం

కృష్ణాజిల్లాలో సర్వశిక్షా అభయాన్ ఏది చేపట్టినా సంచలనమే. ప్రభుత్వం నిధులిచ్చిందా..! వాటిలో ఎంత వెనకేసుకున్నామన్న తాపత్రయం తప్ప నిర్ధేశించుకున్న లక్ష్యాలను చేరుతున్నామా..! లేదా అన్నది అసందర్భం. అందరూ చదవాలి.. అందరూ ఎదగాలన్న ప్రభుత్వ నినాదం కాగితాలకే పరిమితం. నాలుగు డబ్బులు వెనకేసుకునే పనులపైనే ఎక్కడ లేని ఆసక్తి కనబరుస్తారన్న విమర్శలు సార్థకం. గడువు మించిపోతున్న తరుణంలో కాలానుగుణ వసతి గృహాలను తెరపైకి తేవటంతో పాటు ఎన్జీవోల జాబితా ఖరారు వెనుకా చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు షరా మామూలే.

మహిళలే ప్రత్యేక ఆకర్షణ

- ఆటల పోటీలు..సాంస్కృతిక కార్యక్రమాలతో కాలయాపన
- ప్రజా సమస్యలు చర్చించకుండానే వెళ్లిపోతున్న ప్రజాప్రతినిధులు

ఐదో విడత జన్మభూమి-మావూరు కార్యక్రమానికి మహిళలే ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పట్టణమైనా.. పల్లెలైనా .. ఏ సభ కెళ్లినా 90 శాతం మంది మహిళామణులే కొలువు తీరటం విశేషం. ప్రభుత్వ ప్రతిజ్ఞ, నేతల ప్రసంగాలు, ముఖ్యమంత్రి లైవ్‌టెలికాస్ట్, పథకాల అమలు వివరాలు, మహిళల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలతో పుణ్యకాలం కాస్తా గడిచిపోయింది. ప్రజల సమస్యలు గొంతు దాటక మునుపే ప్రజాప్రతినిధులు వేదిక దిగిపోవటంతో అసలు లక్ష్యం వెనక్కిపోయింది.

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

తొలిరోజు జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని మంగళవారం 115 గ్రామాలు, 30 పట్టణ, నగర వార్డుల్లోను నిర్వహించారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు నందిగామ మండలం గుడిమెట్ల గ్రామంలో జన్మభూమిని ప్రారంభించగా మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నంలోని ఒకటో వార్డులోనూ, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ కైకలూరు నియోజకవర్గం మండవల్లిలోనూ పాల్గొన్నారు. కలెక్టర్ లక్ష్మీకాంతం ఉదయం పూట విజయవాడ కానూరులోనూ, మధ్యాహ్నం నందిగామ నియోజకవర్గంలోని తక్కెళ్లపాడులో పాల్గొన్నారు.



జన్మభూమి కార్యక్రమాలు మహిళా సదస్సులను మరిపించాయి. ఏ సభను పరిశీలించినా 90 శాతం మంది మహిళల హాజరే కనిపించటంతో విశ్లేషకుల్లో ఇలాంటి అభిప్రాయమే వ్యక్తమౌతోంది. కుటుంబ, సామాజిక వికాసాలను ప్రతిభంబించేలా ఐదో విడత జన్మభూమి నిర్వహించాలని, తద్వారా ప్రజల మనస్సులను కొల్లగొట్టాలని, అభివృద్ధి మంత్రంతో ప్రజలకు చేరువవ్వాలన్న అధినేత తలంపు ఏమేరకు సక్సెస్ అవుతుందో తెలుగు తమ్ముళ్లకే తెలియాలి.

గత జన్మభూమిలో ఇచ్చిన అనేక హామీలు నేటికి నెరవేరలేదని చెప్పినా వినిపించుకునే వాళ్లు కరువయ్యారని పలుచోట్ల విమర్శలు గుప్పుమన్నాయి. మండవల్లి మండలం ఉనికిలిలో సమాధానం చెప్పలేక అధికారులు చల్లగా జారుకున్నారు. ఎపి వ్యవసాయ కార్మిక సంఘం తూర్పుకృష్ణా కార్యదర్శి మురాల రాజేష్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అనేక సమస్యలను ఏకరువు పెట్టారు. తాగునీటి సమస్యను ఎందుకు పరిష్కరించేదని ప్రశ్నించటంతో అధికారులు నీళ్ల నమిలారు. ఉపాధి హామీ పనుల బకాయిలు, స్మశాన భూముల సమస్యపై నిలదీయటంతో అవాక్కయ్యారు. మాజీ విప్ సామినేని ఉదయభాను జగ్గయ్యపేటలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు.

ఏడు మిషన్లు..ఐదు గ్రిడ్లతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని రాష్ట్ర క్రీడలు, యువజన, న్యాయ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మచిలీపట్నంలో పేర్కొన్నారు. ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు కొనకళ్ల నారాయణరావు వివరించారు. పోలవరంపై అవాకులు, చవాకులు పేలుతూ తల్లీ, బిడ్డా కాంగ్రెస్ నేతలు అభివృద్ధిని అడ్డుకునే ప్రయత్నం చేయటంపై ఎంఎల్‌సి బుద్దా వెంకన్న గుడివాడ రూరల్ మండలం దొండపాడు జన్మభూమి సభలో విరుచుకుపడ్డారు. చేపలు, రొయ్యల చెరువుల మరమ్మతులను ఎవరైనా అడ్డుకుంటే తనకు ఫిర్యాదు చేయాలని వైద్య, ఆరోగ్య మంత్రి కామినేని శ్రీనివాస్ మండవల్లిలో సూచించారు. ఎత్తిపోతల పథకాలకు పెద్దపీట వేస్తున్నామని, పశ్చిమకృష్ణాకు సాగునీటి కరువు లేకుండా చేస్తామని మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు స్పష్టంచేశారు. సమస్యల పరిష్కారానికే జన్మభూమి కార్యక్రమమని డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ పులిగడ్డ గ్రామంలో పేర్కొన్నారు.

చిన్నారుల పుస్తకాలు ఎన్నెన్నో...

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విజయవాడ బుక్‌ఫెస్టివల్ సొసైటీ ఆధ్వర్యంలో నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో ఏర్పాటు చేసిన 29వ పుస్తక మహోత్సవ్‌లో మంగళవారం యువత, విద్యార్థులు ఎక్కువ మంది కనిపించారు. పుస్తకాభిమానులు, పుస్తక ప్రియులను అమితంగా పుస్తక మహోత్సవ్ ఆకట్టుకుంటుంది. ప్రదానంగా పిల్లల పుస్తకాల పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు. నగరానికి చెందిన అలరు ప్రచురణలు సంస్థ ప్రత్యేకంగా ప్రదర్శనలో స్టాల్స్‌ను ఏర్పాటుచేసి చిన్నారులకు సంబంధించిన ఎన్నో పుస్తకాలను అందుబాటులోకి తీసుకువచ్చింది. వీటిని ఎక్కువ మంది కొనుగోలు చేస్తున్నారు ధర కూడా ఈపుస్తకాలు తక్కువగా ఉండంతో పాటు, పిల్లలకు ఉపయోగపడేలా ఉన్నాయి. వై.మాలతీకృష్ణ రచించిన ఆటలు... కథలు... డ్రామాలు... పాటలు... పిల్లలకు ఎందుకు..? అనే పుస్తకం ఎంతగానో ఆకట్టుకుంటుంది. చిన్న పిల్లలకు సబ్జెక్టు పుస్తకాలు కాకుండా వారికి ఆటలు ఆడిటంచడం, పాటలు పాడించడం, వంటి అంశాలనుఏవిధంగా నేర్పించాలో పుస్తకాలలో చక్కగా ఉన్నాయి. 'పిల్లలకు పరిపూర్ణ విద్య అందించడం ఎలా..? అనే పుస్తకం, మంచి విద్య అందించడానికి ఓ స్కూలు ప్రయత్నం అనేపుస్తకాలు స్టాల్స్‌లో ఏర్పాటుచేశారు. వీటి పట్ల ఎక్కువ మంది ఆసక్తి చూపుతున్నారు.

మంచి పుస్తకం స్టాల్

సికింద్రాబాద్‌కు చెందిన మంచి పుస్తకం స్టాల్‌లో పిల్లల కథల పుస్తకాలు,కామిక్ పుస్తకాలు, చిన్నారులుకు సంబంధించిన చిత్రలేఖనం పుస్తకాలు ఎన్నో ఉన్నాయి. సైన్సుతో పాటు విజ్ఞానం అందించే పుస్తకాలు కూడా ఎన్నో ఉన్నాయి.

పెద్దబాల శిక్ష

పెద్దబాల శిక్ష ఈపుస్తకం తెలియని వారు ఉండరు. తెలుగు అక్షరమాల గురించి తెలుసుకోవాలంటే కచ్చితంగా ఈపుస్తకం కొనుగోలు చేయాల్సిందే. గాజుల సత్యనారాయణ రచించిన పెద్దబాల శిక్ష 168వ ముద్రణ పుస్తక మహోత్సవ్‌లోని 168వ స్టాల్‌లో పెద్దబాల శిక్ష పేరుతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గాజుల సత్యనారాయణ మాట్లాడుతూ 168వ ముద్రణ ఇటీవల వచ్చిందని దీనిని పుస్తక మహోత్సవ్‌లోనే ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెద్దబాల శిక్ష తొలి ముద్రణ 2004లో విజయవాడ పుస్తక మహోత్సవ్‌లోనే ప్రారంభమైందన్నారు. అప్పట్లో రెండు వేలు పుస్తకాలు కేవలం పదిరోజుల్లో అమ్ముడయ్యాయని తెలిపారు. ఆతరువాత పెద్దబాల శిక్ష ముద్రణ పెరుగుతూ వచ్చిందన్నారు. ఇప్పటి వరకు సుమారు 10 లక్షల 84వేలు పుస్తకాలు ప్రచురితమయ్యాయని తెలిపారు. ఎప్పటికపుడు మార్పులు చేస్తూ నూతనంగా తీసుకువస్తున్నట్లు తెలిపారు. రెండు భాగాల్లో పెద్దబాల శిక్ష పుస్తకం వస్తుందన్నారు. ప్రథమ ముద్రణ ప్రపంచ విజ్ఞా సర్వసం అందిస్తుందన్నారు. ద్వితీయ ముద్రణ తెలుగుభాష విజ్ఞాన సర్వసం గురించి తెలియచేస్తుందన్నారు. అక్షర మాల నుండి అష్టాదశ పుస్తకాలు ఉంటాయన్నారు. రెండు పుస్తకాలు ఉంటే విజ్ఞాన సర్వస్యం ఉన్నట్లేనన్నారు. తెలుగునాట 80 శాతం మంది వద్ద పెద్ద బాల శిక్ష ఉంటుందన్నారు. పుస్తక ప్రదర్శనలో 10 శాతం రాయితీతో పుస్తకం అందిస్తున్నామన్నారు.

పోటీ పరీక్షల ప్రత్యేకం 'మనోరమ ఇయర్‌బుక్ -2018'

మరికొద్ది రోజుల్లో వార్షిక విద్యా సంవత్సరం ముగియడంతో ప్రతి ఒక్కరూ పోటీ పరీక్షలవైపు ఆసక్తి చూపుతారు. పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే ప్రతి విద్యార్థి తప్పకుండా మనోరమ ఇయర్ బుక్ తెచ్చుకుంటారు. అటువంటి వారికోసం 2018 సంవత్సరానికి సంబంధించి లేటెస్ట్‌గా శ్రీ మనోరమ ఇయర్ బుక్ - 2018ను మార్కెట్లోకి తీసుకు వచ్చినట్లు గాజుల సత్యనారాయణ తెలిపారు. ముఖ్యంగా కరంట్ అఫైర్స్, జనరల్ నాలెడ్జి, ప్రపంచ విజ్ఞానం, దేశ, రాష్ట్ర, జిల్లా అంశాలతో కూడిన అన్ని జనరల్ టాపిక్స్ ఇందులో ఉంటాయన్నారు. ముఖ్యంగా టెట్, డియస్సీ పరీక్షలకు కరెంట్ అఫైర్స్ బిట్‌బ్యాంక్‌గా ఎంతగానో ఉపయోగపడనుంది. ఈ పుస్తకం వెల రు. 162లు ఉండగా, ప్రదర్శన సందర్భంగా రు. 100లకే అందిస్తున్నామని తెలిపారు.

సివి సాహిత్యంలో సమాజ మార్పు రచనలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

సమాజ మార్పునకు ఎటువంటి పుస్తకాలు అవసరమో అటువంటి పుస్తకాలను తన సాహిత్యం ద్వారా అందించిన గొప్ప వ్యక్తి సి.వి అని సాహితీ విమర్శకులు కొత్తపల్లి రవిబాబు అన్నారు. స్వరాజ్యమైదాన్‌లో జరుగుతున్న 28వ విజయవాడ పుస్తక మహోత్సవ్‌లో మంగళవారం సాయంత్రం 'సి.వి. సాహిత్య సమీక్ష' పై సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సి.వి మార్క్సిజం, లెనినిజంను నమ్మాడన్నారు. తన రచనలు సామాన్య ప్రజానికానికి అందించడంలో ఆయన విశేష కృషి చేశారని తెలిపారు. చదువుకునే రోజుల్లోనే ఆర్థిక విషయాలపై సి.వి అనేక వ్యాసాలు రాశారన్నారు. మార్క్సిజం దృక్పథం కారణంగానే సమాజానికి ఉపయోగపడే రచనలు ఎన్నో చేశారన్నారు. ప్రధానంగా హేతువాదం, నాస్తిక వాదంపై పుస్తకాలు రాశార న్నారు. దళిత, బిసి సంఘాలకు ఉపయోగపడే పుస్తకాలు కూడా ఆయన రాశారని తెలిపారు. అందుకే ఎవరికి వారు తమవారే సివి అని అనేవారన్నారు. సి.వి సమాజంలో అన్ని వర్గాల వారి గురించి రాశారంటే కారణం మార్క్సిస్టు దృక్పథం ఉండబట్టేనన్నారు. సాంస్కృతిక విప్లవం ఎలా సాధ్యపడుతుంతో ఆయన తన రచనల ద్వారా చూపించారన్నారు. నేటి సమాజానికి సాంస్కృతిక విప్లవం అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎన్.అంజయ్య సి.వి సాహిత్యం గురించి ఆయన రచనలు గురించి కూలంకుషంగా తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాశక్తి బుక్‌హౌస్ ఎడిటర్ ఉషారాణి మాట్లాడుతూ విజయవాడ పుస్తక మహోత్సవ్‌లోని సాహిత్య కార్యక్రమాలకు సి.వి పేరుపెట్టడం సముచిత నిర్ణయమని తెలిపారు. సి.వి దాదాపు 40 సంవత్సరాలు సాహిత్యాన్ని అందించారన్నారు. ఆయన రచనలు నేటి యువతకు ఎంతో అవసరమని తెలిపారు. సి.వి రచించిన 30 పుస్తకాలలో 24 పుస్తకాలు ప్రజాశక్తి బుక్‌హౌస్ ముద్రణ చేసిందని తెలిపారు. నేటి సమాజానికి సివి రచనలు ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుస్తక మహో త్సవ్ సమన్వయ కర్త బి.బాజ్జి, సి.వి కుటుంబ సభ్యులు పాల్గొనగా, అంతకు ముందు వేది కపైకి అతి థులను పుస్తక మహో త్సవ్ కార్యదర్శి వి.లక్ష్మయ్య ఆహ్వానించారు.

తెలుగు భాషా వికాసానికి కృషిచేయాలి

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్

తెలుగులోనే భాష వికసించేలా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, అన్ని సంస్థల్లో కృషిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు వక్తలు అన్నారు. నగరంలోని స్వరాజ్య మైదాన్‌లో ఏర్పాటు చేసిన విజయవాడ పుస్తకమహోత్సవ్‌లో 'తెలుగు భాష - వికాసం' అనే అంశంపై సదస్సు మంగళవారం సాయంత్రం జరిగింది. ఈ సదస్సులో పలువురు సాహితీ వేత్తలు, కవులు, ప్రముఖులు పాల్గొన్నారు. తొలుత శాసన మండలి సభ్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ మాట్లాడుతూ నేడు విద్యా సంస్థల్లో తెలుగు సబ్జెక్టుగానే చదువుతున్నారని దానితో పాటు తెలుగు సాహిత్యం కూడా నేటి విద్యార్థులకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మాతృభాషలోనే మాట్లాడటానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆంగ్ల భాష అవసరమని కాని అది ఉన్నత విద్యకు మాత్రమే కావాలని అవసరమైన సమయంలో ప్రతి ఒక్కరూ తెలుగులోనే మాట్లాడాలని అన్నారు. ముఖ్యంగా విద్యా సంస్థల్లో పాఠ్యాంశాలు కూడా తెలుగులోనే ప్రాథమిక విద్యను పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుభాషా వికాసంలో సాహిత్యం పాత్ర గురించి ప్రముఖ రచయిత వాసిరెడ్డి నవీన్, గ్రంథాలయ పునరుద్ధరణ గురించి రావి శారద, తెలుగు భాష - శాసన సాహిత్యం గురించి ప్రముఖ చరిత్రకారులు ఈమని శివనాగిరెడ్డి ప్రసంగించారు.

స్టాల్స్‌ను పరిశీలించిన ఎంఎల్‌సి...

పుస్తకమహోత్సవ్‌లో ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను శాసన మండలిసభ్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ సందర్శించి పలుపుస్తకాలను కొనుగోలు చేశారు.

నేడు పిల్లల పెంపకం ఒక కళ పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

ప్రసిద్ధ సెలబ్రిటీ రైటర్ యండమూరి వీరేంద్రనాథ్, ప్రముఖ చైల్డ్ సైకియాట్రిస్టు డాక్టర్ విశాల్ ఇండ్ల కలిపి సంయుక్తంగా రచించిన 'టీన్స్ పిల్లల పెంపకం - ఒక కళ' అనే పుస్తకాన్ని ఈ నెల 3వ తేదీన పుస్తక మహోత్సవంలో ఆవిష్కరించనున్నారు. నవ సాహితీ బుక్ హౌస్ ప్రచురణలో ఈ పుస్తకం రూపుదిద్దుకుంది. జనవరి 3వ తేదీ సాయంత్రం 7 గంటలకు స్వరాజ్యమైదాన్‌లోని పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలో రాష్ట్ర క్రీడలు, యువజన శాఖా మంత్రి కొల్లు రవీంద్ర ఆవిష్కరించనున్నారు. ప్రత్యేక అతిథిగా ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ కమిషనర్ బి.ఉదయలక్ష్మి, ప్రముఖ మానసిక వైద్యులు డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి పాల్గొననున్నారు. పుస్తకం ఆవిష్కరణ అనంతరం పేరెంటింగ్ స్కిల్స్‌పై టాక్‌షో, తల్లిదండ్రులతో ముకాముఖి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

థింకింగ్ హార్టు పుస్తకావిష్కరణ

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్

విద్యార్థుల కెరీర్‌కు ఉపయోగపడే విధంగా ప్రముఖ విద్యావేత్త వి.శ్రీనివాస్ రచించిన 'థింకింగ్ హార్టు' పుస్తకావిష్కరణ విజయవాడ పుస్తక మహోత్సవ్ ప్రాంగణంలోని సి.వి.సాహిత్య వేదికపై మంగళవారం సాయంత్రం జరిగింది. పుస్తకాన్ని తాడికొండ శాసన సభ్యులు టి.శ్రవణ్‌కుమార్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మన జీవితంలో ఉన్నత లక్ష్యంతో ఎలా ముందుకు వెళ్లాలో చక్కగా ఈ పుస్తకం ద్వారా శ్రీనివాస్ వివరించారన్నారు. విద్యార్థులు, యువత, ఉన్నత ఆశయం కోసం కృషి చేసేప్రతి ఒక్కరూ ఈ పుస్తకాన్ని చదవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కమ్‌ట్యాక్స్ కమిషనర్ వి.మధువాణి, ఆంధ్రా లయోలా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఎంప్లాయ్‌మెంట్ విభాగం డైరెక్టర్ వి.హిమబిందు, బిసి వెల్ఫేర్ డిపార్టు మెంట్ విభా గం జాయిం ట్ డైరె క్టర్ పి.మాదవీలత పలు వురు ప్రముఖులు పాల్గొన్నారు.

ఇయర్ బుక్





మాట్లాడుతున్న మాణిక్యాలరావు



మాట్లాడుతున్న కొత్తపల్లి రవిబాబు



ప్రదర్శనలో ఉంచిన పలు ఆట వస్తువులు



ప్రదర్శనలో ఉంచిన ప్రముఖుల జీవిత చరిత్రల పుస్తకాలు



పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక నాగేంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి- మావూరు గ్రామ సభలో ఆయన మాట్లాడారు.

రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయిని పుట్టి నాగలక్ష్మికి సన్మానం



సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గుడివాడ : సావిత్రీభాయి పూలే జయంతి సందర్భంగా సర్వ శిక్షాఅభియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళ ఉపాధ్యాయినిగా ఎంపికైన పుట్టి నాగలక్ష్మిని ఎస్‌టియు ఆధ్వర్యంలో ఎకెటిపి బాలికోన్నత పాఠశాలలో మంగళవారం సన్మానించారు. గుడివాడ మున్సిపల్ పాఠశాల స్కూల్ అసిస్టెంట్ కేటగిరిలో పనిచేస్తున్న నాగలక్ష్మి ఫిలాటలిస్ట్‌గా, తెలుగు భాషాభిమానిగా, స్టాంపుల సేకరణలో జాతీయ అవార్డులను గెలుచుకున్నారు. అంతే కాకుండా భారతీ సమితి ఉపాధ్యక్షురాలిగా అనేక సేవలందిస్తున్న పుట్టి నాగలక్ష్మి ఈనెల 3తేది విశాఖపట్నంలోని ఆంధ్ర విశ్వవిద్యాలయంలో సిఎం చేతులమీదుగా అవార్డు అందుకోనున్నారు. ఈ కార్యక్రమలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి. చంద్రశేఖర్, పట్టణ అధ్యక్ష కార్యదర్సులు పరసా శ్రీను, పివిఎన్‌డి ప్రసాద్, ఎం.శ్రీలక్ష్మి, కె. శివనాగేశ్వరి, పి.లక్ష్మి, జానీ, సత్యనారాయణ, పాఠశాల సింబ్బంది పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి- పామర్రు

2018 నూతన సంవత్సరం సందర్భంగా పామర్రులోని రఘు ట్యూషన్ సెంటరులో మంగళవారం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. నృత్యాలు, పాటలు, నాటికలతో విద్యార్థిని, విద్యార్థులు ప్రేక్షకులను అలరించారు. ఈసందర్భంగా స్థానిక ప్రసన్న కళాశాలల ప్రిన్సిపాల్ సంగెపు వెంకట్రామయ్య కేక్ కట్ చేసి నూతన సంతవ్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమానికి ట్యూటర్ దునుకు రఘునాథరావు ఆధ్వర్యం వహించారు.

బింధులతకు అభినందనలు



విద్యార్థినితో పిఇటి, హెచ్ఎం

పమిడిముక్కల : అవనిగడ్డ ప్రభుత్వ హైస్కూల్లో 81వ సీనియర్ బాలికల గ్రిగ్ పోటీల్లో మేడూరు యలమంచిలి వెంకట రత్నం స్మారక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థిని మేకల బిందులత ప్రథమ స్థానంలో నిలిచిందని పాఠశాల ప్రధానో పాధ్యాయుని గురజాడ రోజ్‌మేరి తెలిపారు. మంగళవారం పాఠశాలలో మేకల బిందు లతకు అభి నందన సభ జరిగింది. పరుగుపందెంలో ప్రథమ స్థానంలో నిలిచిన బింధులతను మేడూరు గ్రామ సర్పంచ్ గుళ్ళపల్లి స్వాతి, స్కూల్ ఛైర్మన్ యలమంచిలి సుబ్రహ్మ ణ్యేశ్వరరావు, పిఇటి రామారావులు అభినందించారు.

దివ్య దర్శనానికి దరఖాస్తులకు ఆహ్వానం

పమిడిముక్కల : దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన దివ్యదర్శనం కార్య క్రమానికి ప్రజల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఆర్థికంగా గ్రామాల్లో వెనుకబడిన వారికి షెడ్యూల్ కులాలు, తెగలు, మత్స్య కారులను ఎంపిక చేసి తిరుమల తిరుపతి దేవాలయంలో పాటు రాష్ట్రంలో ప్రధానమైన 8 దేవాలయాల్లో దివ్యదర్శనం ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. మంగళవారం మంటాడ వెంకటేశ్వర అలివేలుమంగ దేవస్థానం వారు ఫత్తేలంక, అమీనాపురం, వీరంకి తదితర గ్రామాల్లో తిరిగి అర్హులైన పేదలను ఎంపిక చేసి వారి నుంచి దరఖాస్తులు తీసుకున్నారు.

ధనుర్మాస పందిరి నిప్ప

గుడివాడ : స్థానిక మునిసిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ధనుర్మాస ఉత్సవాల పందిరికి మంగళవారం మధ్యాహ్నం ప్రమాదావశాత్తు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. దీంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించడంతో వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.

పలుచోట్ల సీమంతాలు

నందివాడ : మండలంలో అరిపిరాల, పుట్టగుంట గ్రామాల్లో జన్మభూమి గ్రామసభలు జరిగాయి. అరిపిరాలలో గుడివాడ మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, పుట్టగుంటలో గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. చిన్నలింగాల, పెదలింగాల్లో గ్రామాల్లో తహశీల్దార్ బి. శ్రీనివాస్‌నాయక్, ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీమన్నారాయణ, ఎంపిడిఒ ఎం. నాగిరెడ్డి, ఎంఇఒ సుభాష్‌చంద్రబోస్, పుట్టగుంట సర్పంచ్ అబ్బూరి భాస్కర్, అరిపిరాల సర్పంచ్ సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

గుడివాడ : పేద ప్రజలందరూ జన్మభూమి కార్యక్రమం ఎప్పుడు నిర్వహిస్తారని ఎదురుచూసే కార్యక్రమం అధికారులను నిలదీసి తమ సమస్యలు ఎప్పుడు పరిష్కరిస్తారు అని నేరుగా ప్రశ్నించేందుకే జన్మభూమి మాఊరు కార్యక్రమాన్ని జన్మభూమి గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న అన్నారు. మంగళవారం గుడివాడ మండలం దొండపాడు గ్రామంలో జరిగిన జన్మభూమి-మా వూరు కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. ప్రభుత్వ పథకాలు అమలును అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), ఎంపిపి బోయిన కనకదుర్గ, ఎంపిడిఒ కె.జ్యోతి, తహశీల్ధార్ అబ్దుల్ రహ్మాన్ మస్తానా, సర్పంచ్ గద్దె రామాంజనేయులు(రాము), ఎంపిటిసి లింగమనేని స్రవంతి, కార్యదర్శి వి.హరికృష్ణ, టిడిపి నాయకులు వాసే మురళీ, కారే జోసఫ్, కాకొల్లు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ పట్టణంలో 1, 2, 19,20 వార్డులల్లో నోడల్ అధికారులు పాత్రుడు, ఎం.శేషగిరిరావుల ఆధ్వర్యంలో ఐదో విడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావులు పాల్గొని మాట్లాడారు. ఆర్‌డిఒ చక్రపాణి, రావి, యలవర్తి, వివిధ శాఖల అధికారుల, ప్రజలు తొలుత జన్మభూమి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాతా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. రేషన్ కార్డులు, ఫించన్లు, పట్టాదారు పాసుపుస్తకాలు, ఇతర ప్రభుత్వ పథకాల పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి కమిషనరు ఎం.గోపాలరావు, కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, నండూరి ప్రసాద్, లింగం ప్రసాద్, ఎంఇ కె.ఆర్.సి చౌదరి, ఇసిడిఎస్ అధికారి ఎస్.సముద్రవేణి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

తోట్లవల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన జన్మభూమి -మావూరు కార్యక్రమంలో మంగళవారం యాకమూరులో సర్పంచ్ గాదే కనకదుర్గ, గరికపర్రులో సర్పంచ్ నడకుదురు రాజేంద్ర అధ్యక్షతన నిర్వహించారు. ఎంపిడిఒ ఈశ్వర పద్మసుధ, తహశీల్దార్ భద్రూలు పాల్గొని ప్రభుత్వ కార్యకలాపాలు ప్రజలకు వివరించారు. ఎంపిపి కళ్ళం వెంకటేశ్వరరెడ్డి, ఉపాధిహామీ మండలి డైరెక్టర్ వీరంకి వెంకట గురుమూర్తి, ఎంపిటిసిలు కోటిరెడ్డి, ఆరేపల్లి శ్రీనివాసరావులు పాల్గొన్నారు. యాకమూరులో 52 అర్జీలు, గరికపర్రులో 104 అర్జీలు వచ్చాయని భద్రూ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఒ జివిఎస్.ప్రసాద్, పిఆర్‌ఎఇ వెంకటేశ్వరరావు, హౌసింగ్ ఎఇ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పెదపారుపూడి : ప్రజల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం



మండవల్లిలో ప్రశ్నిస్తున్న లబ్ధిదారుడు

ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని ఎంపిపి కాజా విజయలక్ష్మి అన్నారు. మంగళవారం భూషణగుళ్ళ, గుర్విందగుంట గ్రామాల్లో జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్‌పి సిఇఒ శ్రీదేవి, జడ్‌పిటిసి మూల్పూరి హరీష, సర్పంచ్ గోగం వరలక్ష్మి, ఎంపిడిఒ శ్రీనివాసరావు, ఎంపిటిసి చేబ్రోలు సుజాత, అధికారులు పాల్గొన్నారు.

పమిడిముక్కల : మండలంలో వీరంకి, అమీనాపురం, మర్రివాడ, గోపువానిపాలెంలో గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పింఛన్లుకు 7, ఎన్‌టిఆర్ గృహాలకు 8, నివేశన స్థలాలకు 5 దరఖాస్తులు వచ్చాయని మండల ప్రత్యేకాధికారి పెంటోజిరావు తెలిపారు. వీరంకిలాకు జన్మభూమి కార్యక్రమంలో తహశీల్దార్ రాజకుమారి, ఎంఇఒ కె.వెంకటేశ్వరరావు, వ్యవసాయ అధికారి కె.లక్ష్మణరావులు పాల్గొన్నారు. మర్రివాడ గ్రామ సభలో మండల స్పెషల్ ఆఫీసర్ పెంటోజిరావు, మండల అభివృద్ధి అధికారిణి విద్యాధరి, ఎంపిపి మిరసనమెట్ల దుర్గమ్మ పాల్గొని ప్రజల సమస్యలపై వినతిపత్రాలు సేకరించారు

కేంద్ర ప్రభుత్వం తన నిర్ణయాన్ని మార్చుకోవాలి : ఐఎంఎ



మాట్లాడుతున్న ఐఎంఎ మాజీ అధ్యక్షులు గంగాధరరావు

గుడివాడ : వైద్య రంగానికే ప్రమాదకరమైన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే నిలుపుదల చేయాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ పొట్లూరి గంగాధరరావు డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక సత్యనారాయణపురంలోని ఐఎంఎ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేసి దాని స్థానంలో నేషనల్ మెడికల్ కమీషన్ ఆఫ్ ఇండియాను తేవాలనే ప్రతిపాదనను నిలుపుదల చేయాలన్నారు. దీంతో వైద్య రంగం ప్రమాదకర స్థితిలోకి నెట్టబడుతుందన్నారు. క్రాస్‌పతి వైద్యం పెరిగి ప్రజల ప్రాణాలకు హాని కలుగుతుందన్నారు. ఈ నిర్ణయంతో నాణ్యమైన వైద్యానికి ప్రజలు దూరమవుతారన్నారు. కేవలం యోగా డిగ్రీ ఉన్నా వైద్యులుగా చలామణి అయ్యేలా చట్టం చేయాలని చూస్తోందన్నారు. 60 ఏళ్ళ క్రితం బిసి రాయ్ స్థాపించిన మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను రద్దు చేయాలనే ఇటువంటి అనాలోచిత నిర్ణయాలను ఐఎంఎ పూర్తిగా వ్యతిరేకిస్తోందన్నారు. 2వ తేదీన బ్లాక్‌డేను పాటించామని, ఉదయం 6గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు గుడివాడలోని వైద్యశాలలో ఒపిని బంద్ చేశామన్నారు. ఈ సమావేశంలో ఐఎంఎ సభ్యులు డాక్టర్ సోమూరి వెంకట్రావు, డాక్టర్ మన్నెం భవానిశంకర్, డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, డాక్టర్ డి.ఆర్.కె ప్రసాద్, డాక్టర్ మాగంటి శ్రీనివాస్, డాక్టర్ డి.స్వయంప్రభ, డాక్టర్ విజయకుమారి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : కామినేని

ప్రజాశక్తి-మండవల్లి

పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పని చేస్తున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖామంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక నాగేంద్రస్వామి వారి దేవస్థానంలో మంగళవారం నిర్వహించిన జన్మభూమి-మావూరు గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో తాగునీరు లేక, డ్రెయినేజీ వ్యవస్థ సక్రమంగా లేక పారిశుధ్యం పడకేసి, గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామస్తులు సమాచార ఐక్య వేదిక ప్రచార కార్యదర్శి ఎల్ఎస్ భాస్కరరావు మంత్రి కామినేని శ్రీనివాసరావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు ఇబ్బందులు పడుతున్న సంగతి నిజమేనన్నారు. గ్రామంలో ఎదుర్కొన్న సమస్యలను అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రజలకు సేవ చేయడానికి పార్టీలకు అతీతంగా ఉండాలని, నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలకు సేవ చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నాగలింగాచారి, ఎఎంసి ఛైర్మన్ తామర్ల శివకృష్ణ, మాజీ ఎంఎల్‌సి కమ్మిలి విఠల్‌రావు, కెడిసిసి బ్యాంకు డైరెక్టర్ మట్లపూడి నారాయణరావు, ఎంపిపి సాకా జెస్సింత, వైస్ ఎంపిపి యార్లగడ్డ సత్యనారాయణ, సర్పంచ్ గొట్టిముక్కల సత్యవతి, తలారి వెంకట స్వామి, తహశీల్దార్ మధుసూధనరావు, ఎంపిడిఒ పూర్ణచంద్రరావు, ముదునూరి సీతారామరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

కలిదిండి : పట్టిసీమ లేకుంటే తాగునీరు కూడా ఉండేది కాదని వైద్య ఆరోగ్య శాఖామంత్రి కామినేని శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని కొచ్చెర్లలో జన్మభూమి - మావూరు కార్యక్రమం నిర్వహించారు. కొంత కాలంగా సమస్యకు నోచని కొచ్చెర్లలోని ఇళ్ళ స్థలాల సమస్యను నెలాఖరులోపు పరిష్కరించాలని తహశీల్దార్ వెన్నెల శ్రీనును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పోరేషన్ రాష్ట్ర ఛైర్మన్ చలమలశెట్టి రామానుజయ, ఎంపిపి బండి లక్ష్మి, జడ్‌పిటిసి నున్నా రమాదేవి, ఎఎంసి ఛైర్మన్ వల్లభనేని శ్రీనివాసచౌదరి, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, మాజీ జడ్‌పిటిసి చెన్నంశెట్టి కోదండరామయ్య, మాజీ ఛైర్మన్ తాడినాడబాబు, బిజెపి మండల అధ్యక్షులు గుర్రాల శ్రీరామమూర్తి, సర్పంచ్ రమేష్, సొసైటీ అధ్యక్షులు లక్ష్మీపార్వతి, నాయకులు చిట్టూరి రవీంద్ర, శాఖాధికారులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యపై నిలదీత

ప్రజాశక్తి- మండవల్లి

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారమయ్యేలా చర్చించుకునే విధంగా నిర్వహిస్తున్న గ్రామ సభలు రసాభాసగా మారాయి. మండలంలోని ఉనికిలిలో జన్మభూమి సభ మంగళవారం ప్రత్యేక అధికారి నాగలింగాచారి అధ్యక్షతన పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించారు. సభ ప్రారంభంలో ముఖ్యమంత్రి ప్రసంగం, ప్రతిజ్ఞ అనంతరం గ్రామస్తులు ఒక్కసారిగా గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యపై ధ్వజమెత్తారు. గతంలో మంచినీటి సమస్య పరిష్కరించాలని అనేక గ్రామ సభల్లో జన్మభూమి కార్యక్రమాల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చామని ఆ సమస్యను ఎంత వరకు పరిష్కరించారో సమా దానం చెప్పాలని ప్రజలు అధికారులను నిలదీశారు. దీంతో గ్రామ సభ రసాభాసగా మారింది. హడావుడిగా సభను అర్ధాంతరంగా ముగించి వేసి అక్కడ నుంచి అధికారులు వెళ్ళిపోయారు. వ్యవసాయ కార్మిక సంఘం తూర్పు కృష్ణా కార్యదర్శి మురాల రాజేష్ సమస్యలపై అధికారులను నిలదీశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సాకా జెస్సింత, ఎంపిడిఒ పూర్ణచంద్రరావు, తహశీల్దార్ మధుసూధనరావు, ఇఒపిఆర్‌డి నగేష్, వీరభద్రం, అధికారులు పాల్గొన్నారు.

1148వ రోజుకు స్వచ్ఛ చల్లపల్లి

ప్రజాశక్తి - చల్లపల్లి:

స్వచ్ఛ చల్లపల్లి కార్యక్రమం మంగళవారానికి 1148వ రోజుకు చేరింది. మంగళవారం తెల్లవారుజామున స్వచ్ఛ కార్యకర్తలు చల్లపల్లి ప్రధాన సెంటరులో రహదారుల వెంట ఉన్న దుమ్ము, చెత్తను ఊడ్చి శుభ్రం చేశారు. అనంతరం రహదారులపై ఉన్న గుంతలను రాళ్ళముక్కలతో పూడ్చి లెవల్‌చేశారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి రథసారధులు డాక్టర్ డి.ఆర్.కె.ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతి, సిపిఎం చల్లపల్లి మండల కార్యదర్శి యద్దనపూడి మధు, 40మంది స్వచ్ఛ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేలకొరిగిన స్తంభాలు..పొంచిన ప్రమాదం..

విద్యుత్ శాఖ రూరల్ ఎఇపై అక్కపాలెం రైతుల ఆగ్రహం

ప్రజాశక్తి - తిరువూరు

విద్యుత్ శాఖ రూరల్ ఎఇపై మండలంలోని అక్కపాలెం గ్రామరైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎఇ బాధ్యతా రాహిత్యానికి తమ పంటలకు కరెంట్ సౌకర్యం లేకుండా పోతుందని చెబుతున్నారు. అక్కపాలెం క్యాంప్ వద్దగల ఎన్ఎస్పీ కాలువలోని 11 కెవి విద్యుత్ స్థంభం, తిరువూరు రోడ్డులో పొలాల్లో వున్న ఐరన్ విద్యుత్ స్థంభం నేలకొరిగి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పంట సాగు చేసేటప్పుడు స్థంభాలు మీదపడితే సరఫరావుతున్న 11 కెవి విద్యుత్ తీగలతో ప్రాణాలు గాలిలో కలిసిపోవడమేనని రైతులు భయాందోళన చెందుతున్నారు. ముగ్గురు రైతులు వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ కోసం ట్రాన్స్ ఫార్మర్‌కు, స్థంభాలకు నాలుగు నెలల క్రితం రూ.45 వేలు ఎఈ కట్టించుకున్నారని, నేటి వరకు వాటిని


నేలకొరిగిన విద్యుత్ స్తంభం

ఏర్పాటుచేయలేదని రైతు వేణు గోపాలరావు తెలిపారు. కానీ విద్యుత్ బిల్లులు మాత్రం నెలనెలా వస్తు న్నాయన్నారు. ట్రాన్‌ఫార్మర్, లైన్ వేయకుండా బిల్లులు పంపుతున్నారేంటని ఎఈకి ఫోన్‌చేసి అడుగు తుంటే వాడెంత, వీడెంతంటూ ఇష్టానుసారంగా మాట్లాడు తున్నారని పేర్కొన్నారు. రైతుల పట్ల కూడా అసభ్యకరంగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఉన్నతాధికారులు స్పందించి అక్కపాలెంలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ స్థంభాలను సరిచేయించి, డబ్బులు కట్టించుకున్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు వెంటనే మంజూరు చేయించాలని రైతులు కోరుతున్నారు.


ఎడిఇకి వినతిపత్రం అందజేస్తున్న విద్యుత్ కార్మికులు

ఎడిఇ కార్యాలయం ముందు విద్యుత్ కార్మికుల నిరసన

విస్సన్నపేట: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పీస్ రేటు రద్దు చేయాలని కోరుతూ విద్యుత్ కాంట్రాక్టు కార్మికుల ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం స్థానిక ఎడిఇ కార్యాలయం ముందు భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమాన్ని విద్యుత్ కార్మికులు నిర్వహించారు. ఈ సందర్భంగా యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (సిఐటియు) డివిజన్ అధ్యక్షులు ఎం.సుధాకర్ మాట్లాడారు. విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను తెలంగాణా తరహాలో సంస్థలో విలీనం చేసి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యుత్ రంగాన్ని ప్రయివేటు పరం చేసే యత్నాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించి తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే జనవరి 27వ తేదీ నుండి సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం ఎడిఇ శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. వి.శ్రీనివాసరావు, మనోజ్ కుమార్, కోటేశ్వరరావు, కె.సుధాకర్, సిఐటియు నాయకులు వి.నాగరాజు, కె.రాజేంద్ర, నరేష్ కుమార్, గణేష్ పాల్గొన్నారు.

వైసిపి ర్యాలీ

చాట్రాయి: మాయమాటలతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశానికి సరైన గుణపాఠం చెప్పాలని నూజివీడు శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు అన్నారు. వైసిపి రచ్చబండ, పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా చాట్రాయి మండల తుమ్మగూడెంలో మంగళవారం రాత్రి తుమ్మగూడెం వైసిపి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రతాప్ అప్పారావు మాట్లాడారు. ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు అనేక హామీలను ఇచ్చి ఎన్నికలు అయిపోయిన తరువాత వాటిని నెరవేర్చకుండా తన నైజాన్ని నెరవేర్చుకున్నారని ప్రత్యేక హోదా వంటి విషయాల్లో కూడా నోరు మెదపడం లేదని ధ్వజమెత్తారు. వైసిపి ఏలూరు పార్లమెంటు కన్వీనర్ కోటగిరి శ్రీధర్ బాబు, చాట్రాయి జెడ్పిటిసి దేశిరెడ్డి రాఘవరెడ్డి, వైసిపి చాట్రాయి మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ, తుమ్మగూడెం గ్రామ నాయకులు ఎం.నరసింహారావు, గ్రామ సర్పంచ్ ఉషారాణి, గ్రామ నాయకులు చీకటి సుబ్బారావు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు చాట్రాది రమాకాంత్ బెనర్జీ పాల్గొన్నారు.

మహిళల సమస్యలను పరిష్కరించడం లేదు

జన్మభూమిలో అధికారులను ప్రశ్నించిన సిపిఎం నాయకులు


నూజివీడులో అధికారులను నిలదీస్తున్న సిపిఎం, వైసిపి నాయకులు


చాట్రాయిలో అధికారులను నిలదీస్తూ..

చాట్రాయి: ఎనిమిది నెలలుగా కాళ్లు అరిగేలా తిరుగుతున్నా వెలుగు కార్యాలయంలో మహిళల సమస్యలు పరిష్కరించడం లేదని సిపిఎం చాట్రాయి మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ ప్రశ్నించారు. గ్రామంలో జరుగుతున్న మంగళవారం జన్మభూమి గ్రామసభ నిర్వహించారు. చాట్రాయి గ్రామంలో మంగళవారం జన్మభూమి నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ పాల్గొన్నారు. మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము ఆనంద్ మాట్లాడారు. మహిళా గ్రూపులకు ఒకరి గ్రూపుకు రావాల్సిన డబ్బులు మరొకరికి వెళ్లడం ఎవరి తప్పు వల్ల జరుగుతోందన్నారు. చాట్రాయి మహిళా గ్రూపుకు సంబంధించిన డబ్బులు మర్లపాలెం గ్రామంలోని గ్రూపుకు ఎలా వెళ్లాయన్నారు. వెలుగు అధికారి ఎపిఎం సాంబశివరావు వివరణ ఇస్తూ పేర్లు మొత్తం ఒకే విధంగా ఉండడం వలన అలా జరిగి ఉంటుందన్నారు. దీనిపై సిపిఎం మండల నాయకులు కె.భాస్కరరావు మాట్లాడారు. సాయి గ్రూపు, శ్రీసాయి గ్రూపు పేర్లు ఒకే విధంగా ఉన్నప్పటికీ దానిలో పనిచేసే అధ్యక్షులు, కార్యదర్శులు బ్యాంకు ఎకౌంటు నెంబర్లు కూడా ఒకే విధంగా ఉంటాయా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఐద్వా నాయకురాలు హోలీ మేరీ మాట్లాడుతూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా మహిళల మొహం కూడా చూడటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల జన్మభూమి కమిటీ సభ్యులు తెలుగుదేశం జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మందపాటి బసవారెడ్డి జోక్యం చేసుకుంటూ చాట్రాయి గ్రామంలో మహిళలు చాలా కాలంగా గ్రూపుల సమస్యలతో ఇబ్బందులు పడుతున్న మాట నిజమేనని, ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అధికారులతో చర్చించిన అనంతరం ఎపిఎం తన పరిధిలో జరిగే వాటిని వెంటనే పూర్తి చేస్తానని, అక్రమంగా డబ్బులు తీసుకున్న గ్రూపును అవసరమైతే సీజ్ చేస్తామని అన్నారు. అయినప్పటికీ స్థానిక మహిళలు మాత్రం ఊరుకోలేదు. మీ మాటలపై మాకు నమ్మకం లేదని మహిళలు కేకలు వేశారు. మండల ప్రత్యేకాధికారి బి.ప్రసాదరావు, టిడిపి నాయకులు బసవారెడ్డి జోక్యం చేసుకుని జన్మభూమి కార్యక్రమాలు అయిన వెంటనే మీ సమస్య పరిష్కారం అవుతుందని చెప్పడంతో మహిళలు శాంతించారు. సభలో చాట్రాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ జోషి, గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. టిడిపి నాయకులు బసవారెడ్డి గోదావరి జలాల ప్రాధాన్యతను వివరించారు.

రికార్డులను తారుమారు చేశారు..

ఆరుగొలనుపేట గ్రామంలో మంగళవారం సాయంత్రం జన్మభూమి గ్రామ సభలో స్పెషల్ ఆఫీసర్ వద్దకు సాంబయ్య అనే వ్యకి ఒక అర్జీని ఇస్తూ అయ్యా 1958లో మా తాత యిజ్జగాని పెద వెంకయ్యకు 345/1లో ఆరు ఎకరాల 25 సెంట్లు, 348/1లో మూడెకరాల 50 సెంట్లు, గాజుల వెంకమ్మకు చెందిన 353/1లో ఎనిమిది ఎకరాల్లో ఇలా వీటిలోనే 20 ఎకరాల వరకు మాకు రికార్డులలో భూములు ఉన్నాయి. మా పూర్వీకులు చదువు రానితనాన్ని అడ్డుపెట్టుకుని భూములను కాజేశారని అర్జీ సమర్పించాడు. ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. 4.7.2016న జాయింట్ కలెక్టర్ లక్ష్మీషా గారు తమకు అనుమతులు ఇచ్చినప్పటికీ ఆయన బదిలీ అయిన వెంటనే తమ రికార్డులను తారుమారు చేశారని పేర్కొన్నారు. ప్రత్యేకాధికారి ప్రసాదరావు రెవెన్యూ అధికారులను పిలిచి అవకాశం ఉన్నంత వరకు వాస్తవాలను గుర్తించి వీరికి న్యాయం చేయాలని ఆదేశించారు. ఈ సభల్లో తహశీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి, ఎంపిడిఓ వెంకటరమణ, ఇఒపిఆర్ అండ్ ఆర్‌డి కె.ప్రభాకరరావు, పిఆర్ ఎఇ ఎన్.కృష్ణ, హౌసింగ్ ఎఇ పి.భిక్షం, ఎన్ఆర్ఇజిఎస్ ఎపిఒ మున్నీ, మండల వైద్యశాఖాధికారి డాక్టర్ నాగమల్లిక, టిడిపి మండల అధ్యక్షులు బొబ్బు రామచంద్రరావు, మండల జన్మభూమి కమిటీ సభ్యులు మరిడి వెంకటేశ్వరరావు, చిట్టిబాబు, ఆరుగొలనుపేట జన్మభూమి కమిటీ సభ్యులు యిజ్జగాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలపై నీళ్లు నమిలిన అధికారులు

నూజివీడు: ప్రజాసమస్యల పరిష్కార విషయంపై సిపిఎం ప్రశ్నలకు అధికారులు నీళ్లు నమిలిన సంఘటన నూజివీడు పట్టణంలో చోటు చేసుకుంది. మంగళవారం స్థానిక విక్టోరియా టౌన్ హాల్లో జన్మభూమి సభలను నిర్వహించారు. అంతకన్నా ముందు సిపిఎం పట్టణ కార్యదర్శి జి.రాజు అధికారులందరూ వచ్చి వేచి ఉండి పట్టణంలోని సమస్యలపై ఏకరువు పెట్టారు. గతంలో జరిగిన అన్ని జన్మభూముల్లో పట్టణంలో వృద్ధాప్య పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల మంజూరు, నూతన గృహాల మంజూరు ఎందుకు చేయలేదని అధికారులను నిలదీశారు. జాయింట్ కలెక్టర్ సాక్షిగా ఏ ఒక్క అధికారి సమాధానం చెప్పలేకపోయారు. రాజుతో పాటు మరికొందరు స్థానికులు అధికారులను నిలదీశారు. అప్పటికే అక్కడున్న శాసనసభ్యులు ప్రతాప్ అప్పారావు కూడా సిపిఎం నాయకులకు జతకలిసి అధికారులను నిలదీశారు. ఎంత సేపటికి సమాధానం చెప్పలేని పరిస్థితిలో అధికారులు చివరికి అక్కడ నుండి వెళ్లిపోయారు.

ఆగిరిపల్లి: మండల పరిధిలోని అడవినెక్కలం, గొల్లగూడెం, కనసానపల్లి గ్రామాల్లో ఐదోవిడత జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవినెక్కలంలో జరిగిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ విజయ్ కృష్ణన్ పాల్గొన్నారు.

మౌలిక వసతులు ఏర్పాటు చేయండి: సిపిఎం

గ్రామాల్లో నెలకొన్న తాగు నీటి సమస్య అంతర్గత రహదారుల నిర్మాణం, డ్రెయినేజీ నిర్మాణం, మౌలిక వసతులు సరిగా లేక అడవినెక్కలం, గొల్లగూడెం గ్రామాల్లోని ప్రజలు పలు అవస్థలకు గురవుతున్నారని ఎన్నిసార్లు సంబంధిత అధికారులకు విన్నవించుకున్నా సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టడం లేదని సిపిఎం నెక్కలం గొల్లగూడెం శాఖ కార్యదర్శి బొడ్డు పూర్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా కలెక్టర్ ప్రకటించినప్పటికీ గొల్లగూడెం అడవినెక్కలం గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్లు లేక అనేక మంది ఇబ్బందులు పడుతున్నారన్నారు. స్థానిక కార్పొరేషన్ బ్యాంకు మేనేజర్ రాయితీపై వచ్చిన ఎస్సీ, బిసి, కాపు కార్పొరేషన్లకు సంబంధించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయడంలో లబ్ధిదారులను పలు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సదరు సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జన్మభూమి కార్యక్రమంలో అందజేశారు. సిపిఎం నాయకులు సిహెచ్.శివనాగరాజు, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత : ఎంపిపి

తిరువూరు: ప్రజా సమస్యల పరిష్కారానికి జన్మభూమి గ్రామసభలు దోహదపడుతున్నాయని ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. తొలిరోజు మండలంలో ప్రారంభమైన ఎర్రమాడు, పెద్దవరం గ్రామాల్లో జన్మభూమి, మాఊరు గ్రామసభలు జరిగాయి. ఎంపిపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమం కోసం అనేక కొత్త పథకాలు అమలు చేస్తున్నారన్నారు. పింఛన్లు పెంపుదలతో పాటు కొత్త వారికి కూడా మంజూరు చేయడం, నిరుద్యోగులకు కార్పోరేషన్ రుణాల మంజూరు, వ్యవసాయ, డ్వాక్రా రుణాలు అందజేయడమే కాకుండా గ్రామాల్లో అంతర్గత రహదారులను సిసిరోడ్లుగా నిర్మించడం వంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ముందుగా జన్మభూమి, మాఊరు ప్రాధాన్యాతను వివరించిన అధికారులు గ్రామాలను స్వచ్ఛతగా ఉంచేందుకు చేపట్టాల్సిన అంశాలతో రూపొందించిన ముఖ్యమంత్రి ప్రతిజ్ఞను అందరిచేత చేయించారు. అనంతరం కొత్త రేషన్ కార్డులను పలువురి లబ్ధిదారులకు పంపిణీచేశారు.

మామిడి రైతులకు అవగాహనా సదస్సు

నూజివీడు: ఉద్యానవనశాఖ, సిమ్ ఫెడ్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో నూజివీడు మండలం యనమదలలో మామిడి రైతులకు మంగళవారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. గోగినేని లక్ష్మీ నారాయణ మామిడి తోటలో వేస్ట్ కంపోజర్ అనే ఉత్పత్తిని పరిచయం చేస్తూ దాని ఉపయోగాలు వాటి విధానాన్ని రైతులకు వివరించారు. ఎలా తయారు చేయాలో చూపించారు. వేస్ట్ కంపోజర్‌ను విత్తన శుద్ధి కోసం మట్టిలో పోషక విలువలు పెంచడానికి ఉపయోగిస్తారని అధికారులు వివరించారు. నూజివీడు మండల ఉద్యాన శాఖాధికారి యలమంచిలి సత్యనారాయణ, సిమ్ ఫెడ్ సంస్థ అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి ఎస్.వినోద్ కుమార్, ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్ శశి కుమార్, రైతులు పాల్గొన్నారు.

సామాజిక అంశాలకు పెద్దపీట : కొల్లు

ప్రజాశక్తి - మచిలీపట్నం

జన్మభూమి కార్యక్రమంలో సామాజిక అంశాలకు పెద్దపీట వేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ఒకటో వార్డు హౌసింగ్ బోర్డు పార్కులో పాల్గొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా నాయకులు, అధికారులు, ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇది ఐదో విడత జన్మభూమి అని తెలిపారు. ప్రతి జన్మభూమి కార్యక్రమంలో ప్రజలకు కావాల్సిన సౌకర్యాలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడుతూ లోటు బడ్జెట్‌లో సైతం ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమానికి సమప్రాధాన్యత ఇచ్చిందన్నారు. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని చెప్పిన అన్న ఎన్‌టిఆర్ బాటలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పయనిస్తూ రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నారన్నారు. రేషన్ బియ్యాన్ని నాలుగు కేజీల నుండి ఐదు కేజీలకు పెంచామన్నారు. రూ.24 వేల కోట్లతో రైతు రుణమాఫీ చేశామన్నారు. అసంఘటిత రంగ కార్మికులతో పాటు ప్రతిఒక్కరికీ చంద్రన్న బీమా కార్యక్రమాన్ని అమలుచేస్తున్నామని తెలిపారు. రూ.10 వేల కోట్లతో బిసి సబ్‌ప్లాన్‌ను ప్రవేశపెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు. దేశంలో పెద్దఎత్తున అభివృద్ధి, సంక్షేమ పథకాలను తమ ప్రభుత్వం అమలుచేస్తుందని ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, వైస్‌చైర్మన్ పంచపర్వాల కాశీవిశ్వనాథం, కమిషనర్ ఎం.జస్వంతరావు, వార్డు కౌన్సిలర్ బత్తిన దాస్, ఎఎంసి చైర్మన్ చిలంకుర్తి సుబ్రహ్మణ్యం, బూరగడ్డ రమేష్‌నాయుడు, ఇలియాస్ పాషా తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ: ప్రజా సమస్యలు పరిష్కరించటానికి జన్మభూమి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి-మనఊరు కార్యక్రమం మండల పరిధిలోని పులిగడ్డలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గురు గర్భిణీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150మందికి వృద్ధాప్య పింఛను, 120మందికి వితంతు పింఛన్లు, 36మందికి వికలాంగ పింఛన్లు, 27మంది కల్లుగీత కార్మికులకు పింఛన్లు, 220 మరుగుదొడ్లు మంజూరు చేస్తు పత్రాలు అందజేశారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకను అందజేశారు. వైద్య ఆరోగ్యశాఖ ఉచిత వైద్యశిబిరాన్ని, పశువైద్యశిబిరాన్ని కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.ఉమామహేశ్వరరావు, మండల ప్రత్యేక అధికారి పి.మోహనరావు, ఎంపిపి బండే నాగవెంకట కనకదుర్గ, జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎంపిడిఒ సునీతాశర్మ, తహశీల్దార్ ఆశయ్య, గ్రామ సర్పంచ్ మండలి లక్ష్మి, ఎంపిటిసి సభ్యురాలు చెన్ను వెంకటేశ్వరమ్మ పాల్గొన్నారు.

చల్లపల్లి: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలకు తోడుగా ప్రజలు పూర్తి సహకారం అందిస్తూ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని చల్లపల్లి ఎంపిపి యార్లగడ్డ సోమశేఖరప్రసాద్ (లంకబాబు) పేర్కొన్నారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని చల్లపల్లి మండలంలో తొలిరోజు మాజేరులో మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిపి వివిధ శాఖల పనితీరును సమీక్షించి మూడేళ్ళుగా సాధించిన ప్రగతిని తెలియజేశారు. ప్రత్యేకాధికారి పి.సురేష్, జడ్పిటిసి సభ్యురాలు పి.కృష్ణకుమారి, ఎంపిడిఒ పి.వెంకటేశ్వరరావు, సర్పంచ్ మాచవరపు సునీత, ఎంపిటిసి సభ్యురాలు బి.రూపాశిరీష, తహశీల్దార్ బి.బిక్షారావు, గృహనిర్మాణశాఖ డిఇ భానూజీరావు, వైస్ ఎంపిపి బోలెం నాగమణి, శివపార్వతి, కార్యదర్శి సుబ్బారావు, వీఆర్వో రమణ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు మాలతీదేవి, విజయలక్ష్మి పర్యవేక్షణలో గర్భిణీలకు అంగన్‌వాడీ కార్యకర్తలు సీమంతాలు నిర్వహించారు.



మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర



సమావేశంలో మాట్లాడుతున్న వేమూరి రమేష్

చేతివృత్తుల వారికి ప్రాధాన్యత : రమేష్

మొవ్వ: అమరావతి రాజధాని నిర్మాణంలో చేతివృత్తుల వారికి ప్రాధాన్యం కల్పిస్తామని విశ్వబ్రాహ్మణ సంఘ నూతన జిల్లా అధ్యక్షుడు వేమూరి రమేష్ తెలిపారు. నూతనంగా ఎంపికైన సంఘ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రమేష్, మోతుకూరి రాఘవచారిలను మొవ్వ మండల శాఖ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తమ సామాజిక వర్గానికి ఉచిత హెల్త్ కార్డులు, విద్యుత్ బిల్లులో 30శాతం రాయితీ కల్పించాలన్నారు. ఆపద్బంధు పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న రూ.6లక్షలు ప్రతి విశ్వబ్రాహ్మణుడికి ఇవ్వాలన్నారు. 60సంవత్సరాలు నిండినవారికి నెలకు రూ.3వేలు పింఛను ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మొవ్వ మండల సంఘ అధ్యక్ష, కార్యదర్శులు కొమరవోలు రాము, ఎం.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు చోడవరపు యోగేశ్వరరావు, నాగేశ్వరరావు, పాల్గొన్నారు.

త్వరలో సెల్‌ఫోన్ సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ

ప్రజాశక్తి - మచిలీపట్నం

స్థానిక పట్టాభి గ్రామీణాభివృద్ధి సంస్థలో సెల్‌ఫోన్ రిపేరు, సర్వీసింగ్‌పై ఉచిత శిక్షణ త్వరలో ప్రారంభిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ డి.శ్రీనివాసాచార్యులు తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతకు ఈ నెల రెండో వారంలో సెల్‌ఫోన్ రిపేరుపై శిక్షణ ప్రారంభమౌతోందన్నారు. ఆసక్తి ఉన్నవారు ఆధార్, రేషన్ జిరాక్స్, మూడు పాస్‌పోర్టు సైజు ఫొటోలు జత చేసి అప్లికేషన్ పూర్తిచేసి పంపించాలని కోరారు. శిక్షణాకాలంలో వసతి, భోజనం ఉచితంగా ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు.

వితంతు మహిళలకు చీరలు

ప్రజాశక్తి - మొవ్వ:

సామాజిక సేవాధృక్పదంతో కాజ-2 ఎంపిటిసి రాయవరపు అరుణకుమార్ నూతన సంవత్సరం సందర్భంగా 22మంది వితంతు మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ధనరాజు, కె.శ్రీనివాసరావు, చిన్నారావు, నాని, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కామినేని

కైకలూరు : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ ఫలాలను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. కైకలూరు నియోజకవర్గంలో వేమవరప్పాడు ఏర్పాటు చేసిన జన్మభూమి - మా ఊరు గ్రామసభలో మంగళవారం ఆయన మాట్లాడారు. రూ.1300 కోట్లతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టి గోదావరి నదీ జలాలను కృష్ణానదిలో అనుసంధానం చేసి కృష్ణా డెల్టా ప్రాంత రైతాంగాన్నికి సాగునీరు అందించామన్నారు. రూ.5000 కోట్లమేర రైతులకు దిగుబడిని అందించారన్నారు. కైకలూరు నియోజకవర్గ ప్రాంతంలో రెండో పంటగా మినుము, కందులు, వేస్తారని ఈ పంటకు సాగునీరు అందించాలని పలువురు రైతులు మంత్రిని కోరగా మంత్రి స్పందిస్తూ వెంటనే టెలిఫోన్ ద్వారా జలవనరుల శాఖమంత్రితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. గ్రామంలో అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణ పట్టాలను నెల రోజుల్లో లబ్ధిదారులకు అందజేయాలని తహశీల్దార్‌ను మంత్రి ఆదేశించారు. గ్రామ సభలో ఎఎంసి చైర్మన్ సామర్లశివకృష్ణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు, జడ్‌పిటిసి బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఎంపిపి సత్యవతి, స్పెషల్ ఆఫీసరు ఆనందబాబు, తహశీల్దార్ శ్రీనునాయక్, ఎంపిడిఒ దివాకర్, కొచ్చర్ల గ్రామ పంచాయతీ సర్పంచి ఎం. రమేష్ తదితరలు పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీలో జాప్యంపై సిపిఎం నిలదీత



సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న ప్రకాశరావు

ప్రజాశక్తి - మొవ్వ:

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందటం లేదని సిపిఎం మొవ్వ మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు, మండల కమిటీ సభ్యులు కూరపాటి కృష్ణమూర్తి లబ్ధిదారులతో కలసి అధికారులను నిలదీశారు. 5వ విడత జన్మభూమి-మాఊరు మంగళవారం గూడపాడులో ప్రారంభం కాగా వైద్య శిబిరాన్ని ప్రారంభించి సిఎం సందేశం వినిపించారు. సభ సాగుతున్న సమయంలో నాలుగు సంవత్సరాల క్రితం తన భర్త లుక్కా శివలింగం మృతిచెందగా వితంతు పింఛనుకోసం దరఖాస్తుచేసినా ఇంత వరకు ఇవ్వలేదంటూ సామ్రాజ్యం, రెండు సంవత్సరాలుగా వృద్ధాప్య పింఛను ఇవ్వడం లేదంటూ వృద్ధురాలు బండ్రిపల్లి నాగేశ్వరమ్మ సభలో లేచి ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో అధికారులు మీ పేర్లు ఉన్నాయని చెబుతుండగా పేర్లు ఉన్నాయంటూ సంవత్సరాలు గడుస్తున్నాయిగాని ఫలితం లేదన్నారు. అలాగే కార్పొరేషన్ రుణాల పంపిణీలో జన్మభూమి కమిటీ సభ్యులు ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ కొందరు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తంచేశారు. దీంతో కూచిపూడి ఎస్ఐ సురేష్ వారిని సముదాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కిలారపు మంగమ్మ, ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు, తహశీల్దార్ బి.రామ్‌నాయక్, ఎంపిడిఒ వి.ఆనందరావు, గ్రామ సర్పంచ్ స్వర్ణలత, తదితర మండలస్థాయి అధికారులు పాల్గొన్నారు.

సమస్యలపై సిపిఎం వినతి

చల్లపల్లి : గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిపిఎం నాయకులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. గ్రామంలో ఆక్రమణలో ఉన్న చెరువును పూడికతీయించాలని, కుళాయికనెక్షన్లు ఇవ్వాలని నాయకులు అధికారులకు తెలియజేశారు. వినతిపత్రం అందజేసినవారిలో సిపిఎం మండల కార్యదర్శి యద్దనపూడి మధు, తలుపుల బైరాగి, అన్నం గగారిన్, యార్లగడ్డ సోమయ్య, వేముల నాగేశ్వరరావు ఉన్నారు. అలాగే స్మశానవాటికకు స్థలం ఏర్పాటుచేయాలని కర్రా అమ్మయ్య, డ్రయినేజీ పూడికతీయించాలని జంధ్యం మోహనరావు, మాజేరులో ఇంటర్ కళాశాల ఏర్పాటుచేయాలని తాతబ్బాయ్‌లు వినతిపత్రాలు అందజేశారు.

150 మందికి అన్నదానం

కైకలూరు : స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయంలో మండవల్లి మండలం, లోకుమూడి గరువుకు చెందిన దత్తాశ్రమం ఆధ్వర్యంలో మంగళవారం అన్నదానం నిర్వహించారు. దాతల సాయంతో 150 మంది సాధువులకు, యాచకులకు సాధుభిక్ష నిర్వహించారు. గ్రామానికి చెందిన కీర్తిశేషులు వరదా రామారావు జ్ఞాపకార్ధం వారి కుమారులు అందించిన ఆర్ధికసాయంతో సాధుభిక్ష నిర్వహించినట్టు ఆలయ ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ గురజాడ ఉదయశంకర్ తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు సమయమంతుల జయరామకృష్ణారావు, వేగేశ్న వెంకట సోమరాజు, దాసరి శివన్నారాయణ, ఎస్.సువర్ణలతాకుమారి తదితరులు పాల్గొని సేవలందించారు.

4 నుంచి గోదాదేవి జీవిత చరిత్రపై ప్రదర్శన

కైకలూరు : స్థానిక శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఈనెల నాలుగో తేదీ నుంచి తొమ్మిదో తేదీ వరకూ స్థానిక స్టేషన్ రోడ్డులోని సత్యసాయి సేవా సమితిలో గోదాదేవి జీవిత చరిత్ర-శ్రీసత్యసాయి సేవా వైభవం నిర్వహించనున్నట్టు నిర్వాహకులు తెలిపారు.

మానసిక ఆరోగ్యానికి కృషి : అనంతకుమార్

ప్రజాశక్తి - మచిలీపట్నం రూరల్

మానసిక ఆరోగ్యమే శారీరక ఆరోగ్యమని ప్రోగ్రెసిస్ సైకాలజిస్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కౌన్సిలింగ్ సైకాలజిస్ట్, మోటివేషనల్ ట్రైనర్ అనుముకొండ అనంతకుమార్ అన్నారు. మంగళవారం ఇన్‌స్పైర్ కౌన్సిలింగ్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మనిషిలోని శక్తి సామర్ధ్యాలను గుర్తించి ఆలోచన సరళిని సక్రమమైన మార్గంలో పెట్టుకొని తాను అనుకున్న విజయ శిఖరాలను, మానసిక ఆనందాన్ని చేరుకునే విధంగా అవగాహన కల్పించడమే ఇన్‌స్పైర్ ఎడ్యుకేషనల్ అండ్ ఫ్యామిలీ కౌన్సిలింగ్ యొక్క ముఖ్యోద్దేశమన్నారు. ఇప్పటివరకు మచిలీపట్నం, ఇతర ప్రాంతాల్లో సుమారు 60 వేల మంది విద్యార్ధినీ, విద్యార్ధులకు, యువతకు కరీర్ గైడెన్స్, మార్గదర్శక సూచనలు వంటి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. కుటుంబ కలహాలు, చెడు వ్యసనాలు, మానసిక సమస్యలకు సంబంధించి వ్యక్తిగత కౌన్సిలింగ్ కూడా ఇస్తామన్నారు. మచిలీపట్నం పరిసర ప్రాంత ప్రజల కోసం పట్టణంలో మొట్టమొదటి సైకాలజీ కౌన్సిలింగ్ సెంటర్ ఈ నెల 4వ తేదీన ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య, రాష్ట్ర సైకాలజిస్ట్ అధ్యక్షులు వింజనపు జనార్ధన్, మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబాప్రసాద్, జిల్లా సైకాలజిస్ట్స్ సంఘ న్యాయ సలహాదారులు లంకిశెట్టి బాలాజీ, కౌన్సిలర్ కె.లీలాకుమారి, సికినం కాళిదాసు, గడ్డం రాజు తదితరులు పాల్గొంటారన్నారు.



మాట్లాడుతున్న ట్రైనర్ అనుముకొండ అనంతకుమార్

ఇంజినీరింగ్ విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి - గన్నవరం

కోనేరు లక్ష్మయ్య యూనివర్శిటీలో మెకానికల్ ఇంజినీరింగ్ చదువుతూ బహుళ ప్రయోజక సైకిల్ తయారు చేయడానికి కృషి చేస్తున్న విద్యార్ధులకు ఎమ్మెల్యే వంశీ రూ.25 వేలు ఆర్ధిక ప్రోత్సాహం ఇచ్చారు. మంగళవారం అరుణ, రమేష్‌చంద్ ఛారిటబుల్ ట్రస్టు కార్యాలయంలో తెలుగు యువత మండల అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయప్రసాద్ చేతుల మీదుగా ఇంజనీరింగ్ విద్యార్ధులకు నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దేశ, రాష్ట్ర భవిష్యత్తు విద్యార్ధుల చేతుల్లోనే ఉందన్నారు. కొత్త ప్రయోగాలు సృష్టించి రాష్ట్రానికి పేరు తేవాలన్నారు. ఆధునిక సైకిల్ తయారీలో ముందుకు వెళ్తున్న ఇంజనీరింగ్ విద్యార్ధులకు ఆర్ధిక సమస్య రావడంతో ఎమ్మెల్యే చే యూత అందించారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఇంజనీరింగ్ విద్యార్ధులు పాల్గొన్నారు.

నందిగామ : ఉమా కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పేద మహిళలు మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు విన్నవించుకున్నారు. డివిఆర్ కాలనీలో మంగళవారం డివిఆర్ కాలనీ వాసులు, మహిళలు మంత్రి ఉమాకు విన్నవించుకున్నారు.

పింఛన్ల సమస్యపై ప్లకార్డులతో వైసిపి నిరసన


సర్పంచ్ రంగారావును సముదాయిస్తున్న అధికారులు


కంచికచర్ల జన్మభూమి సబలో మాట్లాడుతున్న నోడల్ అదికారి

జగ్గయ్యపేట : జగ్గయ్యపేట పట్టణంలో మంగళవారం ప్రారంభమైన 5వ విడత జన్మభూమికి వైసిపి శ్రేణులు నల్లజెండాలతో నిరసన తెలిపారు. జన్మభూమి ఒక బూటకమని, ప్రభుత్వ పథకాలని చెప్పి అర్హులైన వారికి దక్కకుండా చేస్తుందని వైసిపి విజయవాడ పార్లమెంటరి అధ్యక్షులు సామినేని ఉదయభాను విమర్శించారు. దేవస్థానం భూముల సమస్యలను పరిష్కరించాలని, అర్హత కల్గిన వారందరికి పెన్షన్లు ఇవ్వాలని, జన్మభూమి కమిటీలు రద్దు చేయాలని, వైసిపి శ్రేణులు జన్మభూమి సభ వద్ద 1వ వార్డులో ధర్నాకు దిగారు. సిఐ జయకుమార్ ఆధ్వర్యంలో ఎస్ఐ శ్రీహరిబాబు, పోలీసు సిబ్బంది ఉదయభాను, ఆయన సహచరులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం అక్కడ నుండి వారు వెళ్లారు. 2వ వార్డులో కూడా జన్మభూమి సభలో మున్సిపల్ చైర్మన్ ఇంటూరి రాజగోపాల్ మాట్లాడుతూ టిడిపి అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా జగ్గయ్యపేటలో అర్హులైన వారికి పట్టా ఇళ్లు కట్టించిన దాఖలాలు లేవని విమర్శించారు. తొలిరోజు వార్డు సభల్లో అదికార పక్షం వారికి నిరసనలు గట్టిగానే ఎదురైనాయి. నిరసనల కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, ప్రస్తుత చైర్మన్ ఇంటూరి రాజగోపాల్, కౌన్సిలర్లు వేల్పుల పద్మావతి, ముసిలి రాజ్యలక్ష్మీ, జాన్ పాషా, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయి : మండలంలోని కాకరవాయి, మాచినేనిపాలెం, తాళ్లూరు గ్రామాల్లో జన్మభూమి మా ఊరు కార్యక్రమాలు నిర్వహించారు. కాకరవాయిలో గ్రామస్తులకు పలు సమస్యలను అధికారులకు తెలియజేశారు. కాకరవాయి గ్రామంలో నాలుగు నెలల నుండి మంచినీరు రావటం లేదని నాలుగు సంవత్సరాల క్రితం రేషన్‌కార్డులకు దరఖాస్తులు చేస్తే రేషన్‌కార్డులు ఇవ్వటం లేదని, వేముల నర్వ, కాకరవాయి గ్రామాల్లో గ్రామాలకు వెళ్లే రహదారి అధ్వాన్నంగా ఉందని రోడ్ల వెంబడి పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటితే ఆ మొక్కల భద్రత పట్టించు కోలేదని, పశువులు తినేశాయని , నీళ్లు పోసిన దాఖలాలు లేవని, కంప పాతిన దాఖలాలు లేవని అన్నారు. మరుగు దొడ్లు కట్టుకుంటే బిల్లులు ఇవ్వలేదని గ్రామస్తులు వేదికపై దూసుకొచ్చారు. గత ఏడాదిలో కరువు పనులు చేస్తే డబ్బులు రాలేదని అన్నారు. కాకరవాయి గ్రామంలో వేముల నర్వలో కరెంటు తీగలు కిందకు ఉన్నాయని అన్నారు. వరిగడ్డి లారీలు, సుబాబులు లారీలు వెళ్లుతుండటంతో తీగలు తగిలి ప్రమాదాలకు గురౌతున్నాయని అన్నారు. కొత్త రేషన్ కార్డులో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కావటం లేదని అన్నారు. గ్రామానికి చెందిన కంచేటి రామారావు, తండ్రి సత్యనారాయణ, జ్ఞాపకార్థం ఆరు సెంట్ల స్థలాన్ని మూడు అంగన్‌వాడీ భవనం నిమిత్తం విరాళంగా అందజేశారు.

పెనుగంచిప్రోలు:అధికారులపై గుమ్మడిదుర్రు సర్పంచి పొన్నం రంగారావు శివమెత్తారు. ప్రజల సమస్యలను పరిష్కరించకుండా కేవలం లంచాలకు అలవాటు పడి అధికారులు పనులు చేయడం లేదని సర్పంచి పొన్నం రంగారావు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని గుమ్మడి దుర్రు గ్రామంలో సర్పంచ్ పొన్నం రంగారావు అధ్యక్షతన శివాపురం గ్రామంలో సర్పంచి పేర్ల శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం అధికారులు 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టారు. ముందుగా ప్రారంభమైన గుమ్మడిదుర్రు గ్రామంలో సర్పంచ్ పొన్నం రంగారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నా గ్రామాలను అభివృద్ధి పరిచేందుకు కోట్లాది రూపాయలు నిధులు ఇస్తున్నా అధికారులు మాత్రం పని చేయడం లేదని వాపోయారు. ముఖ్యంగా గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో భాగంగా రూ.70లక్షల వ్యయంతో రహదారులు, డ్రైనేజిలు, శ్మశానవాటికలు వంటి ఎ న్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సంవత్సరాలు గడుస్తున్నా పంచాయతీ రాజ్ ఎఇ రామాంజనేయులు బిల్లులు మంజూరు చేయడం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పంచాయతీ రాజ్ ఎఇ రామాంజనేయులు గుమ్మడిదుర్రు గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ పథకంలో బాగంగా చేసిన పనులకు కొంతమేర బిల్లులు మంజూరు చేశామని, కొన్ని బకాయిలు రావలసి ఉందని, దీనిలో మా తప్పేం లేదని మా విధులు ఉన్నంతవరకు నిర్వహించామని సభలో చెప్పారు. దీనిపై సర్పంచ్ పొన్నం రంగారావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ మీరే గ్రామసభ నిర్వహించుకోండి మా అవసరం లేదని మీతో పనులు ఎలా చేయించుకోవాలో తేలుస్తానని అంటూ గ్రామసభ నుండి బయటకు వెళ్లిపోయారు. వెంటనే స్పెషల్ ఆఫీసర్ ఈశ్వరరావు, ఎస్ఐ అవినాష్, పలువురు అధికారులు ఆయనకు సర్దిచెప్పి మరలా సమావేశంలోకి తీసుకువచ్చారు.ఎమ్మెల్సీ టిడి జనార్ధన్ తన దత్తత గ్రామాలైన లింగాలనే కాకుండా నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను సమానంగా చూసి నిధులు మంజూరు చేయాలని కాని జనార్ధన్ కేవలం తన ఎమ్మెల్సీ నిధులు రెండు మూడు గ్రామాలకే వినియోగిస్తున్నారని, అధికారులను తమ చెప్పుచేతల్లో ఉంచుకుని నియోజకవర్గంలో పనులు చేయించుకుంటున్నారని వాపోయారు. ఈ సందర్భంగా జరిగిన రెండు గ్రామసభల్లో పలు రేషన్‌కార్డులు, ఫెన్షన్లు, వివిధ పథకాలకు చెందిన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ కె నాగేశ్వరరావు, ఎంపిడిఓ వై శ్రీనివాసరెడ్డి, జెడ్పీటీసీ గింజుపల్లి శ్రీదేవి, ఎంపిపి వెల్ది జ్యోతి, వ్యవసాయ శాఖ ఎడి కళ్యాణ్‌కుమార్, ఎఓ లక్ష్మిరెడ్డి, ఎంఇఓ సాంబశివరావు, వైద్యాధికారి అనిల్‌కుమార్, హౌసింగ్ ఎఇ వెంకటేశ్వరరావు, మండల స్థాయి అధికారులు, పాల్గొన్నారు. **జగ్గయ్యపేటరూరల్**:జన్మభూమి అంటూ నిర్వహించే కార్యక్రమాల్లో నిజమైన అర్హులైన వారికి రేషన్‌కార్డులు, ఫెన్షన్, ఇతర సంక్షేమ పథకాలు అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమయ్యిందని చిల్లకల్లు సర్పంచి సంపతి విజేత తెలిపారు. మండలంలోని చిల్లకల్లు, ధర్మవరప్పాడు తండా గ్రామాల్లో మంగళవారం 5వ విడత జన్మభూమి మన ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లోని చేసినటువంటి అభివృద్ధి పనులు, ప్రభుత్వం కల్పించినటువంటి సంక్షేమ పథకాల గురించి వివిధ శాఖాధికారులు వివరించారు. వైసిపి మండల కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కొంతమంది గ్రామస్థులు తమకు 9 సంవత్సరాలుగా రేషన్‌కార్డు లేదంటూ దరఖాస్తు ఫారాలను అధికారులకు చూపించారు. ఫెన్షన్లు రావడం లేదని, ఎన్‌టిఆర్ గృహకల్ప కింద గృహాలు మంజూరు కావడం లేదంటూ వాగ్వివాదానికి దిగడంతో చిల్లకల్లు గ్రామ టిడిపి నాయకులకు , వైసిపి నాయకులకు మధ్య వాగ్వివాదం జరిగింది. దీంతో స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ కల్పించుకుని రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సమర్ధవంతంగా నిర్వహిస్తున్నారని ఒక్క చిల్లకల్లు గ్రామంలో 972 ఫెన్షన్లు వస్తున్నాయని, రేషన్ కార్డులు మంజూరు చేశామని, రానున్న కాలంలో ఇవన్నీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. వడ్డెర సంఘం నాయకులు తాళ్లూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 1870 సంవత్సరంలో వడ్డెర్లను, బోయకులస్థులు, లంబాడిలు తదితరులు అంతా ఎస్‌టి కులంలోనే ఉన్నారని ఆ తర్వాత తాము బిసిలు అయ్యామని అన్నారు. చరిత్ర తెలుసుకుని బాగుంటుందంటూ వాపోవటంతో ఎస్‌టి సంఘాల నాయకులు, బిసి సంఘాల నాయకులకు వాగ్వివాదం జరిగింది. జగ్గయ్యపేట గురుకుల పాఠశాల విద్యార్థులు పాడిన పాటలు ఆహూతులను అలంరించాయి. గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం పొందిన విద్యార్థులు అందుకున్న వరల్డు రికార్డు షీల్డును ఆవిష్కరించారు. అనంతరం గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించారు. ఎంపిపి తాళ్లూరి పార్వతీ, తహశీల్దారు నరసింహారావు, ఎంపిడిఓ ప్రసాద్, గ్రామ సర్పంచ్ కట్టా ప్రసన్నలత, ప్రత్యేక అధికారి సత్యనారాయణ, నియోజకవర్గ ప్రత్యేక అధికారి చంద్రమౌళేశ్వరరావు, సూపరింటెండెంట్ రాజు, శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ డివి నరసింహారావు, ఇఓపి ఆర్‌డి ప్రభాకరరావు, ఎఇ శ్రీనివాసరావు, ఎపిఓ జనార్ధన్, ఎఇఓ ఖాసిం, జడ్‌పిటిసి అమ్మనబోయిన రాణి, మహిళా జిల్లా అధ్యక్షురాలు ఆచంట సునీత, ఎంపిటిసి సుధాకర్, మెడికల సూపర్ వైజరు వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటరూరల్..

వీరులపాడు : మండలంలోని గూడెం మాధవరం గ్రామంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుని 2వ తేదీ నుండి 11వ తేదీ వరకు జన్మభూమి మా ఊరు కార్యక్రమంను నిర్వహించాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వటంతో మండల స్థాయి అధికారులు సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసుకుని గూడెం మాధవరంలో జరగవలసిన జన్మభూమిని ప్రజలు అడ్డుకున్నారు. మంగళవారం ఉదయం మండల అధికారులు, షెడ్యులు ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జన్మభూమి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయుటకు షామియానాలు, కుర్చీలు పంచాయతీ కార్యదర్శి ఏర్పాటు చేశారు. ఎంపిడిఓ రామకృష్ణ, తహశీల్దారు రజనకుమారి, పంచాయతీ కార్యదర్శి ఇమామ్ సాహెబ్, జన్మభూమి కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వీరులపాడు : జయంతి గ్రామంలో మా ఊరు కార్యక్రమంలో మంగళవారం సాయంత్రం గ్రామ సర్పంచ్ గువ్వల సత్యనారాయణ అధ్యక్షతన జన్మభూమి నిర్వహించారు. గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. తహశీల్దారు రజనికుమారి, సత్యనారాయణ అధికారులు పాల్గొన్నారు. **కంచికచర్ల**:ప్రజా సమస్యల పరిష్కారం కోసమే జన్మభూమి మా ఊరు గ్రామసభల లక్ష్యమని జన్మభూమి నోడల్ అధికారి బి రామారావు అన్నారు. కంచికచర్ల మండలం గొట్టుముక్కల, బత్తినపాడు గ్రామాల్లో మంగళవారం జన్మభూమి మా ఊరు గ్రామసభలు ఆయా గ్రామసర్పంచులు గుదె రంగారావు, తిరుమలదేవి అధ్యక్షతన జరిగాయి. బత్తినపాడులోని గ్రామసభలో నోడల్ అధికారి రామారావు ముఖ్య అతిధిగా పాల్గొని జన్మభూమి గ్రామసభల లక్ష్యాన్ని వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి వేల్పుల ప్రశాంతి, జెడ్పీటీసీ కోగంటి బాబు, ఎఎంసి చైర్మన్ నన్నపనేని లక్ష్మినారాయణ, మండల ప్రత్యేక అధికారిణి సుజాత, ఎంపిడిఓ వై పిచ్చిరెడ్డి, తహశీల్దార్ పద్మజ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందుగా జన్మభూమి గ్రామ సభల యొక్క ఉద్దేశ్యాన్ని గ్రామాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం లబ్ధిదారులకు ఫెన్షన్లు, రేషన్‌కార్డులు ఇళ్ళస్థలాల మంజూరు, పత్రాలను అందచేశారు. **నందిగామ:**ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు కె.లక్ష్మీకాంతం అన్నారు. మంగళవారం మండలంలోని తక్కెళ్లపాడు గ్రామంలో జన్మభూమి – మా ఊరు కార్యక్రమంలో జిల్లా కలెక్టరు కె.లక్ష్మీకాంతం పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టరు కె.లక్ష్మీకాంతం మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంటే కేవలం రేషన్, ఫించన్లు మాత్రమే కాదని, ఇంకా


స్టాల్స్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఆలస్యంగా గ్రామ సభ

వత్సవాయి : కాకరవాయి గ్రామంలో మంగళవారం జన్మభూమి కార్యక్రమం ఆలస్యంగా ప్రారంభం కావాల్సి ఉంది. సంబంధిత అధికారులు 11 గంటలకు జన్మభూమికి హాజరయ్యారు. స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, ఉపసర్పంచులు కృష్ణయ్య, నరసయ్య, వెంకట్రావమ్మ, ఎంపిడిఓ జయచంద్ర గాంధీ, తహశీల్దారు బోజరాజు, ఎంపిపి జొన్నలగడ్డ సుచరిత, జడ్‌పిటిసి లావుడియా కమల, ఎపిఓ సోమేశ్వరీ, ఎపిఓ ప్రకాష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ రాధాకృష్ణమూర్తి, హౌసింగ్ ఎఇ అప్పారావు, పిఆర్ ఎఇ రమేష్, ఇఓ ఆర్‌డి వెంకటేశ్వరరావు, ఎంఇఓ నాగరాజు, పిఎం కిరణ్, వెటర్నరీ వైద్యులు డా.రాజు, అడిషనల్ సిడిపిఓ ఉదయశ్రీ, డా.నరసింహానాయక్, సూపర్‌వైజరు తారాబీ, బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.


నూతన పోలీసుస్టేషన్‌ను పరిశీలిస్తున్న మంత్రి ఉమా

పోలీసుస్టేషన్ నూతన భవనం పరిశీలన

నందిగామ : నందిగామ పోలీసు స్టేషన్ నూతన భవనాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పరిశీలించారు. మంగళవారం నందిగామకు విచ్చేసిన మంత్రి స్థానిక రైతుబజారు పక్కన నూతనంగా నిర్మించిన పోలీసుస్టేషన్ భవనాన్ని పరిశీలించారు. త్వరలో ప్రారంభోత్సవం చేస్తామని మంత్రి తెలిపారు. మంత్రితో పాటు నందిగామ డిఎస్‌పి టి.రాధేష్ మురళీ, కంచికచర్ల జడ్‌పిటిసి కోగంటి బాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, నందిగామ రూరల్ సిఐ ఎ ఎన్ఎన్ మూర్తి, ఎస్ఐ ఏసోబు పాల్గొన్నారు.

సర్వే పనులు ప్రారంభం

చందర్లపాడు:చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామంలో గుడిమెట్ల –3 కరకట్ట పనుల సర్వేను రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. గుడిమెట్ల ఎత్తి పోతల పథకం ద్వారా 4500 ఎకరాలకు సాగు నీరు అందుతుందని మంత్రి ఉమా అన్నారు. మాజీ మంత్రి దేవినేని వెంకట రమణ కన్న కలలు ఎత్తిపోతలపథకాల ద్వారా సాగునీరు అందించటం ద్వారా సాకారం అవుతుందన్నారు. బంజరు భూములను బంగారు భూములుగా మార్చిన ఘనత దేవినేని వెంకట రమణకే దక్కుతుందన్నారు. ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోట వీరబాబు, జడ్‌పిటిసిలు వాసిరెడ్డి ప్రసాద్, కోగంటి బాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ, చిరుమామిళ్ల శ్రీనివాసరావు, సాంబశివరావు, మేకల సుధాకర్, నల్లాని ప్రభాకర్, భండారు హనుమంతురావు, సర్పంచ్ వెంకయ్య, అప్పారావు, వేణు, బొందలపాటి రామకృష్ణ, బొందల రామకృష్ణ, ఉన్నం నరసింహారావు, కొండూరు వెంకట రమణ, దాసరి ప్రభు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల పట్టాలివ్వాలని వినతి

నందిగామ : ఉమా కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని పేద మహిళలు మంగళవారం రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావుకు విన్నవించుకున్నారు. డివిఆర్ కాలనీలో మంగళవారం డివిఆర్ కాలనీ వాసులు, మహిళలు మంత్రి ఉమాకు విన్నవించుకున్నారు. డివిఆర్ కాలనీలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న నిర్వాసితులకు పట్టాలు ఇవ్వాలని, తక్షణమే పట్టాలు ఇప్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యతో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ పద్మావతి, వైస్‌ఛైర్‌పర్సన్ వడ్డెల్లి అశోకకుమారి, వడ్డెల్లి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

తిరువూరు ఎఎంసి చైర్మన్ పదవిని మాజీ జడ్‌పిటిసి, తిరువూరు నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, జన్మభూమి మండల కమిటీ సభ్యులు పామర్తి కొండలరావు ఆశిస్తున్నారు. 1995 నుంచి టిడిపి క్రియాశీలక సభ్యుడిగా పని చేస్తూ గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. ఇటివల రద్దు అయిన తిరువూరు ఎఎంసి పాలకవర్గంలో వైస్ చైర్మన్‌గా వ్యవహరించారు.


ప్రజాశక్తి 2018 క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - నందిగామ


నందిగామలో ఆవిష్కరిస్తున్న ఉమా

ప్రజాశక్తి దిన పత్రిక నైతిక విలువలు పాటిస్తూ వాస్తవాలను వెలుగులోకి తీసుకు వస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. నందిగామ పోలీసుస్టేషన్ నూతన భవనం పరిశీలించారు. అనంతరం ప్రజాశక్తి 2018 క్యాలెండరును ఆవిష్కరించారు. ప్రజాశక్తి దినపత్రిక దిన దినాభివృద్ధి చెందాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి టి.రాధేష్ మురళీ, ప్రజాశక్తి విలేకరి ఎ.వి.నారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షులు కొండూరు వెంకట రమణ, గ్రంథాలయ సంస్థ డైరెక్టరు రాటకొండ కోటేశ్వరరావు, కాంట్రాక్టరు కొంగర మోహనమూర్తి, శాప్ డైరెక్టరు బండారు హనుమంతురావు, నందిగామ రూరల్ సిఐ ఎ ఎన్ఎన్ మూర్తి, ఎస్ఐ వేల్పుల ఏసోబు పాల్గొన్నారు.

కైకలూరు : ప్రజాశక్తి కైకలూరు క్యాలెండర్‌ను రాష్ట్ర వైద్య విద్య, ఆరోగ్యశాఖామంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాసరావు ఆవిష్కరించారు. కైకలూరు మండలం వరహాపట్నంలోని తన గృహంలో ఈ క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ప్రజాశక్తి కైకలూరు జి.రాధాకృష్ణ పాల్గొన్నారు.


అవిష్కరిస్తున్న కామినేని

తిరువూరు ఎఎంసి పీఠం పామర్తికి ఖాయమేనా?

ఏకగ్రీవంగా తీర్మానం చేసిన టిడిపి మండల కమిటీ
మంత్రి దేవినేని ఉమా, ఎంపి కేశినాని, నల్లగట్లకు వినతి

ప్రజాశక్తి-గంపలగూడెం : తిరువూరు ఎఎంసి చైర్మన్ పదవిని మాజీ జడ్‌పిటిసి, తిరువూరు నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు, జన్మభూమి మండల కమిటీ సభ్యులు పామర్తి కొండలరావు ఆశిస్తున్నారు. 1995 నుంచి టిడిపి క్రియశీలక సభ్యుడిగా పని చేస్తూ గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. ఇటివల రద్దు అయిన తిరువూరు ఎఎంసి పాలకవర్గంలో వైస్ చైర్మన్‌గా వ్యవహరించారు. తన నియమాకానికి సహకరించాలని జిల్లా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపి కేశినాని శ్రీనివాస్, తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జి నల్లగట్ల స్వామిదాస్‌ను ఇటివల కలిసి విజ్ఞప్తి చేశారు. సామాజిక వర్గాల సమీకరణలో భాగంగా తన నియమాకం ప్రాధాన్యతను వారి దృష్టికి తెచ్చారు. తెలుగుదేశం పార్టీలో వివిధ హోదాలో పని చేసి గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నారు. 1999లో గంపలగూడెం మండలం నెమలి గ్రామ కార్యదర్శిగా పని చేసి గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. 2003లో నెమలి జడ్‌పి హైస్కూల్ చైర్మన్‌గా ఎన్నికై పాఠశాల అభివృద్ధికి తన వంతు కృషి చేశారు. పార్టీ అభివృద్ధికి తాను చేస్తున్న కృషిని గుర్తించి టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. 2006లో జరిగిన జడ్‌పిటిసి ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై భారీ మెజార్టీతో విజయం సాధించారు. పార్టీ అధికారంలో లేనప్పటికీ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేశారు. గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం జిల్లా పరిషత్ నుంచి భారీగా నిధులు సాధించి ప్రజల నుంచి మన్నలను పొందారు. జిల్లా పరిషత్ విద్య-వైద్య కమిటీ సభ్యుడిగా ఎంపికై సమస్యల పరిష్కారం కోసం తన వంతు


మంత్రి ఉమాకి వినతిపత్రం ఇస్తున్న కొండలరావు

కృషి చేశారు. టిడిపి తిరువూరు నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడిగా గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. 2009 నుంచి 2011 వరకు టిడిపి బిసి సెల్ కార్యనిర్వాహఖ కార్యదర్శిగా పనిచేసి వారి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వంపై పోరాటాలు నిర్వహించారు. 2015లో తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా ఎంపికై రైతులకు గిట్టుబాటు ధర కల్పించడంలోనూ, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు రైతులకు సకాలంలో అందే విధంగా చర్యలు తీసుకున్నారు. గంపలగూడెం మండలం జన్మభూమి కమిటీ సభ్యులు పని చేస్తూ అర్హులైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. అధికారంలో లేనప్పుడు



పార్టీ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు అధికారంలోకి వచ్చిన తర్వాత నిరం తరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు చేస్తున్న నేప థ్యంలో గంపలగూడెం మండల టిడిపి కమిటీ సభ్యులు కూడా పామర్తి కొండలరావును తిరువూరు ఎఎంసి చైర్మన్‌గా నియమించాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి జిల్లా పార్టీకి ప్రతిపాదనలు పంపారు. ఎఎంసి చైర్మన్ పదవి కోసం ఏ కొండూరు మండల సీనియర్ నాయకులు రమేష్‌రెడ్డి తీవ్రంగా ప్రయత్నిస్తున్నప్పటికీ సామాజిక సమీ కరణల నేపథ్యంలో కొండలరావును నియమించే అవకాశం ఉంది. మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్(నాని), తిరువూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాస్‌ను కలిసి విన్నవించిన సమయంలో సానుకూలంగా స్పం దించారని కొండలరావు తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎఎంసి చైర్మన్ పదవికి అత్యంత ప్రాధాన్యత ఉంది. ఈ నేపథ్యంలో పార్టీ ఏ విధంగా స్పందిస్తుందో వేచి చూడాలి.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి : ఎస్ఐ

ప్రజాశక్తి-మండవల్లి

విద్యార్థి దశ నుంచే రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని మండవల్లి ఎస్సై చంటిబాబు పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని లోకుమూడి గరువులో ఉన్న వికాస్ విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిండు ప్రాణాన్ని ఒక హెల్మెట్ కాపాడుతుందని తెలిపారు. చిన్న హెల్మెట్ అనే భావన మాని ఎంతో ప్రయోజనం ఉంటుందని తెలుసుకోవాలన్నారు. అంతే కాకుండా మద్యం తాగి వాహనాలు నడపారదన్నారు. యువత ద్విచక్ర వాహనాలపై మితిమీరి ప్రయాణించకూడదని లైసెన్సు, వాహన పత్రాలను ఉంచుకుని హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలన్నారు. అనంతరం గ్రామంలో హెల్మెట్ వాడండి-ప్రాణం నిలుపుకోండి అంటూ ర్యాలీ నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.


ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, పోలీసులు

ప్రతిపక్షాలు అభివృద్ధికి సహకరించాలి : ఎమ్మెల్సీ బుద్ధా

గుడివాడ : రాష్ట్ర ప్రజల కలలసౌధం పోలవరం పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే, దానిని నిలుపుదల చేసేందుకు తల్లి, పిల్ల కాంగ్రెస్‌లు లేనిపోని రాద్ధాంతం చేస్తున్నాయని ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న విమర్శించారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పోలవరం నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వైసిపి, కాంగ్రెస్ పార్టీలు కేంద్రానికి తప్పుడు సమాచారాలతో లేఖలు రాస్తూ గందరగోళ వాతావరణాన్ని సృష్టిస్తున్నారన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఏ ప్రతిపక్షమైన కోరుకుంటుందని, కానీ నేటి ప్రతిపక్ష పార్టీలు పూర్తి విరుద్ధంగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నాయకులు బుద్ధి తెచ్చుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రజలు జన్మభూమి సభలను విజయవంతం చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ఈ సమావేశంలో ది గుడివాడ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఛైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య(బాబ్జీ), నాయకులు పాలడుగు ధర్మపాల్(బుజ్జి), మహ్మద్ ఖాశిం(అబూ), జోగా బాలకృష్ణ, కొయిలాపు రాము, పైడిముక్కల వంశీ, కర్రా గాబ్రియేలు తదితరులు పాల్గొన్నారు.

దివిసీమలో మహత్తర క్షేత్రాలు : మండలి

ప్రజాశక్తి - అవనిగడ్డ:

సంగీత సాహిత్య సాంస్కృతిక రంగాలలో నిష్ణాతులైన ఎందరో గొప్పవారు దివిసీమ ప్రాంతం నుంచే ప్రపంచానికి పరిచయమయ్యారని, అటువంటి దివిసీమ శతకాన్ని జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు రచించటం గొప్పవిషయమని డిప్యూటీ స్పీకర్ మండలి బుద్ధప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలో మంగళవారం బెలూన్ల వదిలి దివిసీమ శతకాన్ని అంకితమిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివిసీమలోని ఒక్కొక్క పుణ్యక్షేత్రాన్ని పరిచయంచేస్తూ వాటి గొప్పదనాన్ని తన కవితల్లో విశ్లేషించారని, 108 పద్యాలను ఈప్రాంత చరిత్రను ఉటంకిస్తూ తన కవితలో ప్రదర్శించటం అద్వితీయమన్నారు. ఈ ప్రాంతంలో పుట్టడం తనకు గొప్ప అదృష్టం కాగా ఈ ప్రాంత ప్రజాప్రతినిధిగా కూడా ఉండటం తనకు ఎనలేని భాగ్యమన్నారు. ఏ ప్రాంతానికి లేని వారసత్వం ఈ ప్రాంతానికి ఉన్నదని, అటువంటి వారసత్వ సంపదను భావితరాలకు అందించాలనే సంకల్పంతోనే ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. పురాణ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు మాట్లాడుతూ పనిచేయటానికి ప్రేమ, ఉత్సాహం, శక్తి ఉన్నవారే ఇటువంటి రచనలు చేయగలుగుతారని పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో అద్భుత దేవాలయాలున్నాయని, ఒక్కొక్క దేవాలయనిది ఒక్కో అనుభూతి అని, దేవాలయాల చరిత్ర, ఇక్కడ పుట్టిన మహనీయుల చరిత్రను ఈ రచనల్లో చెప్పటం గొప్ప విశేషమన్నారు. 108 పద్యాలు దివిసీమ ఉద్దేశ్యతను, క్షేత్రవైభవాన్ని చాటిచెప్పాయని, దివిసీమ సాంస్కృతిక వైభవంలో ఆదర్శగ్రంథం ఈ శతకమన్నారు. అనంతరం పుస్తక రచయిత జొన్నవిత్తుల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ ఈ రచనను ఆకాశానికి అంకితమివ్వడం తనకెంతో సంతృప్తినిచ్చిందన్నారు. ఉత్తరాంధ్ర రచనలుచేసి సముద్రానికి అంకితమిచ్చానని, కోనసీమ రచనచేసి వాయువుకు అంకితమిచ్చానని, అదే విధంగా దివిసీమ శతకం రచించి ఆకాశానికి అంకితమిస్తున్నట్లు తెలిపారు. అద్భుతమైన జాతి చరిత్రను అంబరమూర్తికి అంకితమివ్వడం తాను ఎంతో సంతృప్తి చెందటంతోపాటు వీటిని చాగంటి కోటేశ్వరరావు చేతులుమీదుగా ఆవిష్కరింపజేయటం తన పూర్వజన్మ సుకృతంగా పేర్కొన్నారు. ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ దివిసీమపై రాయమనే ఒక్క మాటతో ఈ రచనకు పూనుకున్నానని, అది త్వరితగతిన పూర్తిచేయటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 108 బెలూన్లను ఒక్కో బెలూనుకు ఒక్కో కవితను జతచేసి ఆ బెలూన్లను సభకు హాజరైన అతిథులతోపాటు చాగంటి కోటేశ్వరరావు చేతులుమీదుగా ఆకాశంలోకి వదిలారు. అనంతరం చాగంటి కోటేశ్వరరావు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చాగంటి కోటేశ్వరరావు పురాణ ప్రవచనాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ క్రీడా యువజన విభాగాల ప్రిన్సిపల్ సెక్రటరీ ఎల్.వి. సుబ్రహ్మణ్యం, కూచిపూడి నాట్యారామం చైర్మన్ కూచిభొట్ల ఆనంద్, అమెరికాలోని తానా ప్రతినిధి డాక్టర్ తోటకూర ప్రసాదరావు, డాక్టర్ యక్కటి వెంకట్, డాక్టర్ పాలపర్తి శ్యామలానందప్రసాదరావు, సింగపూరుకు చెందిన వామరాజు సత్యమూర్తి, ఆస్ట్రేలియాకు చెందిన కోడూరు రామ్మూర్తి, ప్రముఖ సంగీత విద్వాంసులు అన్నవరపు రామస్వామి, జన్మభూమి కార్యక్రమం నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.ఉమామహేశ్వరరావు, డాక్టర్ అజయ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థినులు సనకా వేదిత బృందం శివతాండవంతోపాటు పలు సాంస్కృతిక ప్రదర్శనలు ఇవ్వగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తెలుగుభాషపై ప్రదర్శించిన నృత్యప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.


జొన్నవిత్తుల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న మండలి

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి - మైలవరం

స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి క్రీడాప్రాంగణంలో మంగళవారం రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ సీనియర్ అంతర్ జిల్లా పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీలను లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి తిమ్మారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మైలవరంలో రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని కోరారు. క్రీడల్లో అత్యంత ప్రతిభను చూపి తమ జిల్లాలకు మంచిపేరు తీసుకు రావాలన్నారు. గురువారం వరకూ ఈ పోటీలు జరుగుతాయని పేర్కొన్నారు. ఈపోటీలకు కళాశాల ప్రాంగణంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటుచేశామన్నారు. మాజీ డిఎస్‌డిఒ శాప్ ప్రతినిధి సుధాకర్, జిల్లా ఫుట్‌బాల్ సంఘం కార్యనిర్వాహక కార్యదర్శి సతీష్, కోచ్ ఫిరాజుద్దీన్ హాజరై విద్యార్థులకు విలువైన సూచనలు అందించారు. ఎపి ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరు గుతున్న పోటీలలో రాష్ట్రవ్యాప్తంగా పది జిల్లాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు ఈపోటీలకు హాజరయ్యారు. అనంతపురం, చిత్తూరు, కడప, కర్నూలు, నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, కృష్ణా, ఉభయ గోదావరి జిల్లాల నుండి క్రీడాకారులు పోటీలలో పాల్గొనేందుకు వచ్చారని వెంకటేశ్వరరావు తెలిపారు. మొదట లీగ్ దశలో, ఆతర్వాత నాకౌట్ పద్ధతిలో జరుగుతాయన్నారు.


క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తిమ్మారెడ్డి